
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 14, జులై 2026 16 పేజీలు



# లక్ష్యం

## రైతులకు సాగునీరు, తాగునీటి భద్రతే ప్రభుత్వ



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2లో

*దేవాదుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.*

*రూ.194 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల.. భూసేకరణ వేగవంతం*


*నిధుల కొరత లేదు.. 22 రిజర్వాయర్లు పూర్తిగా నింపుతాం*

*38.16 టీఎంసీల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తాం.*

*ఎల్‌నినోను ముందుగానే ఎదుర్కొనే కార్యాచరణ అమలు*

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త జూలై13: దేవాదుల ఎత్తిపోతల పథకానికి నిధుల కొరత లేకుండా అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టును పూర్తి సామర్థంతో అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక-విద్యుత్ శాఖల మంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రకటించారు. 38.16 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ 22 రిజర్వాయర్లను నింపి దేవాదుల ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీ, జే.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టును సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్ పనులు, పంపింగ్ వ్యవస్థ, భూసేకరణ, నీటి నిల్వలు, సాగునీటి ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు.

## ఆమెకు ఆరోగ్య భరోసా!




మహిళల హెల్త్ పై సర్కార్ ప్రత్యేక శ్రద్ధ

స్వయం సమృద్ధి సంఘాలు, ఉపాధి పనులు చేసే మహిళలకు వైద్య పరీక్షలు..

గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు

త్వరలో భూపాలపల్లి జిల్లాలో అమలు

2లో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, : రాష్ట్రంలోని మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన నివేదిక కార్యక్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు, చికిత్స అందించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రక్రియలో చాలా మంది మహిళలు తమ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని గుర్తించారు. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాలు, ఉపాధి పనులు చేసే మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, వారి హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మహిళలు ప్రాణాపాయమైన వ్యాధి బారిన పడినట్లు తెలిసినా కొందరు గోప్యంగా ఉండటం, మరికొందరు అవగాహన లేక వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారు.



## నేరాల నియంత్రణే ధ్యేయం

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

2లో



2లో

లైసెన్స్‌డ్ సర్వేయర్ల పాత్ర

## అత్యంత కీలకం

**జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రీసర్వే కార్యక్రమంపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.



# రైతులకు సాగునీరు, తాగునీటి భద్రతే ప్రభుత్వ లక్ష్యం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**దేవాదుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.**

**రూ.194 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల.. భూసేకరణ వేగవంతం**

**నిధుల కొరత లేదు.. 22 రిజర్వాయర్లు పూర్తిగా నింపుతాం**

**38.16 టీఎంసీల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తాం.**

**ఎల్‌నినోను ముందుగానే ఎదుర్కొనే కార్యాచరణ అమలు**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త జూలై13:** దేవాదుల ఎత్తిపోతల పథకానికి నిధుల కొరత లేకుండా అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టును పూర్తి సామర్థంతో అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక-విద్యుత్ శాఖల మంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రకటించారు. 38.16 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ 22 రిజర్వాయర్లను నింపి దేవాదుల ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీ, జే.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టును సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్ పనులు, పంపింగ్ వ్యవస్థ, భూసేకరణ, నీటి నిల్వలు, సాగునీటి ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు.

**ఎల్‌నినో ప్రభావానికి ముందస్తు చర్యలు సిద్ధం.**

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలను ప్రభుత్వం ముందుగానే అంచనా వేసిందని బట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ వ్యయం ఎంత పెరిగినా రైతుల ప్రయోజనాల కోసం వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు.

**గోదావరి జలాలతోనే రైతాంగానికి సాగునీటి భరోసా.**

గోదావరి నుంచి నీటిని ఎత్తిపోసి వ్యవసాయ భూములకు సాగునీరు అందించడం, చెరువులను నింపడం, భూగర్భ జలాలను పెంచడం, గ్రామీణ-పట్టణ ప్రాంతాలకు తాగునీటిని సమృద్ధిగా అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టు రాష్ట్ర రైతాంగానికి జీవనాడిగా నిలుస్తుందని, దాని పూర్తి సామర్థ్యాన్ని వినియోగించి శాశ్వత నీటి భరోసా కల్పిస్తామని తెలిపారు.

**10 పంపులు పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధం.**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 10 పంపుల్లో 7 పనిచేస్తున్నాయని, మిగిలిన పంపులను ఒకటి రెండు రోజుల్లోనే అందుబాటులోకి తీసుకురావాలని చీఫ్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని 22 రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

**రూ.194 కోట్ల బిల్లుల విడుదల.**

ప్రాజెక్టుకు సంబంధించిన రూ.194 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. భూసేక రణకు అవసరమైన నిధులను కూడా ప్రభుత్వం సమకూరుస్తుందని, ఆ కారణంగా ఎక్కడా పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**38.16 టీఎంసీల నీటి సామర్థ్య వినియోగమే లక్ష్యం**

దేవాదుల ప్రాజెక్టు పూర్తి సామర్థం 38.16 టీఎంసీలని పేర్కొన్న మంత్రి, ఆ మేరకు నీటిని ఎత్తిపోసి కొత్త ఆయకట్టుతో పాటు స్థిరీకరణ ఆయకట్టుకు కూడా సాగునీరు అందించేలా పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. సాంకేతిక లేదా పరిపాలనా పరమైన అడ్డంకులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

**అత్యధిక పంటల సాగు ప్రజా ప్రభుత్వ హయాంలోనే.**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గోదావరి జలాలను సమర్థంగా వినియోగించడం వల్ల రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వ్యవసాయ విస్తీర్ణంలో సాగు జరిగిందని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. యాసంగి సీజన్‌లో 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు వేల కోట్ల రూపాయల చెల్లింపులు చేసినట్లు తెలిపారు.

**దేవాదుల పూర్తి చేయడమే ప్రభుత్వ సంకల్పం.**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6.14 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాయల మేరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు.

**రైతుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజా ప్రభుత్వానికి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, పంపుల నిర్వహణ సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందుతుందని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వస్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







# ఆమెకు ఆరోగ్య భరోసా!

**మహిళల హెల్త్ పై సర్కార్ ప్రత్యేక శ్రద్ధ**

**స్వయం సమృద్ధి సంఘాలు, ఉపాధి పనులు చేసే మహిళలకు వైద్య పరీక్షలు.. గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు**

**త్వరలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అమలు.**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జూలై 13ః** రాష్ట్రంలోని మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన నివేదిక కార్యక్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు, చికిత్స అందించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రక్రియలో చాలా మంది మహిళలు తమ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని గుర్తించారు. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాలు, ఉపాధి పనులు చేసే మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, వారి హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మహిళలు ప్రాణాపాయమైన వ్యాధి బారిన పడినట్లు తెలిసినా కొందరు గోప్యంగా ఉండటం, మరికొందరు అవగాహన లేక వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. మహిళలకు ఆరోగ్య రక్షణ కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రతి మహిళకు హెల్త్ ప్రొఫైల్ ఉండాలా అధికారులు చర్యలు సిద్ధం అవుతున్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమం సూర్యపేట, గద్వాల, మంచిర్యాల, మహబూబాబాద్, జనగాం జిల్లాలో అమలులో ఉండటంతో త్వరలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ ప్రారంభించేలా జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

**ఆమెకు ఆరోగ్య భద్రత...**

మహిళల ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించేందుకు గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మహిళలకు అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, తదితర రోగాలను గుర్తించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. రక్త, ఇతర పరీక్షలు నిర్వహించి, వారి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ గా రికార్డ్ చేయనున్నారు. ఏ మహిళకైనా తీవ్రమైన అనారోగ్య సమస్యలుంటే మెరుగైన వైద్య సహాయాన్ని వేగంగా అందించేందుకు ఈ ప్రొఫైల్ దోహదపడుతుంది.

**జిల్లాలో త్వరలో ప్రారంభం.......?**

జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంను ప్రారంభించి మహిళలందరికీ వైద్య పరీక్షలు చేయించి, వారి ఆరోగ్య పరిస్థితిపై మార్గనిర్దేశం చేసేందుకు చర్యలు తీసుకునేలా అధికారులు సమాయత్తం అవుతున్నారు. జిల్లాలోని 11 మండలాల్లో మొత్తం 87,398 మంది ఎస్ హెచ్ జి సభ్యులు ఉన్నారు. మొత్తం 8,238 గ్రూపులు ఉన్నాయి. 364 విలేజ్ ఆర్గనైజేషన్లు ఉన్నాయి. ఎస్ హెచ్ జి గ్రూపులకు సంబంధించిన సమావేశాలు నెలవారీగా నిర్వహిస్తారు. ఈ సమావేశంలోనే వారికి ఆరోగ్య, ఆర్థిక అంశాలపై చర్చించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. ఆపదలో ఉన్న మహిళలను ఆదుకునేందుకు తగిన చర్యలు చేపడుతోంది.

**మహిళా హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తాం**

**డాక్టర్ మధుసూదన్, డిఎంహెచ్ఓ జయశంకర్ భూపాలపల్లి**

మహిళల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు చాలామంది ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తున్నారని గుర్తించాం. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మహిళా హెల్త్ ప్రొఫైల్ రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలోని ఎస్ హెచ్ జి, ఉపాధి పనులు చేసే మహిళలందరికీ వైద్య పరీక్షలు చేయిస్తాం. త్వరలోనే అన్నిశాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు సిద్ధం చేస్తున్నాం.



## బాలాజీ పాఠశాలలో వనమహోత్సవం




నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ బృహత్తర కార్యక్రమానికి పిలుపునివ్వగా సోమవారం రోజున నర్సంపేట మండలం లక్నేపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్లో( సీబీఎస్ఈ ) ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి సామూహికంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తమ బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. చెట్లు విరివిగా నాటితే భూగర్భ జలాలను పెంచడమే కాక కాలుష్యాన్ని నివారించవచ్చని సక్రమంగా వర్షాలు పడడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు మొక్కల కోసం వేలకోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచాన్నీ వేధిస్తున్న సమస్య కాలుష్యం అని మనం చేసిన తప్పులకు ప్రకృతి తీరని నష్టం జరుగుతుందని, ప్రాణవాయువు విషతుల్యం అవుతుందని గుర్తు చేశారు. నేడు మనం నాటే మొక్కే రేపటికి మహావృక్షం అవుతుంది అప్పుడే మనిషి సుభిక్షంగా ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ మీటర్ల పంపిణి



నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

పట్టణంలోని 22వ వార్డులో ఇందిరమ్మ గృహజ్యోతి ప్రథకం క్రింద ఉచిత విద్యుత్ మీటర్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన దళితుల గృహాలకు అమర్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణా ప్రజాప్రభుత్వం ప్రవేశ పెట్టుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా కరెంటును చాలా పొదుపుగా వాడుకొని జీరో బిల్ వచ్చేలా జాగ్రత్త వహించాలని ప్రజలకోసం నిరంతరం తపించే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మనమందరం తోడుగా ఉండాలని మన వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇది నిజమైన ప్రజాప్రభుత్వం అని హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ తిరుపతయ్య, ఏడీఈ లక్ష్మణ్, ఏఈ విజయభాస్కర్, సబ్ ఇంజనీర్ సమత, లైన్మెన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండ జిపిలో సర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్.

బయ్యారం,ప్రభాతవార్త,జులై 13.

బయ్యారం మండల తహసీల్దార్ నాగరాజు సోమవారం జగ్గుతండ గ్రామపంచాయతీలో పర్యటించారు.అనంతరం సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణను గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఓటర్లు అందరికి బిఎల్ఓల ద్వారా ఫారాల పంపిణీ జరిగిందని ఓటర్లకి గ్రామ బిఎల్ఓలు ఎప్పటికప్పుడు అందుబాటులో వుంటున్నారని అన్నారు.ఓటర్లకి ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.ఓటర్లకు ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివరాలు అడిగి తెలుసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీహరి,స్థానిక బిఎల్ఓలు,ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు, రాగంపేటలో భూముల సర్వే



ఖానాపురం, జులై 13, ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు, రాగంపేట గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, రాగంపేట సర్పంచ్ ఎలగందుల రాజు పాల్గొని భూముల హద్దులు ఖచ్చితంగా గుర్తించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల రాజు మాట్లాడుతూ, భూముల రీసర్వే ద్వారా రైతుల భూ హక్కులు మరింత స్పష్టంగా నమోదవుతాయని, భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించి రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రజిత, కొత్తూరు జీపీవో అనిల్, రాగంపేట జీపీవో స్వప్న, రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు జాటోత్ సదర్‌లాల్, జాటోత్ వసూరం ,బాషాబోయిన ఐలయ్య, బూస ఐలయ్య గోపు రమేష్, పాల్గొన్నారు.

## చెన్నారావుపేట యువతకు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలివ్వాలి

చెన్నారావుపేట, జులై 13, ప్రభాతవార్త




చెన్నారావుపేట మండల యువతకు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగాలు ఇవ్వాలని సోమవారం వరంగల్ కలెక్టరేట్ ప్రజావాణిలో డీఆర్వో విజయలక్ష్మికి పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక కోటా నిబంధనల ప్రకారం చెన్నారావుపేట మండల నిరుద్యోగ యువతీ యువకులకు పెద్దపీట వేయాలని, వారికి ఉపాధి కల్పించేలా చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల పరిధిలో వందలాది మంది డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బీటెక్ చదివిన గ్రామీణ యువతీ యువకులు సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన ప్రాంతానికి సమీపంలోనే ప్రతిష్టాత్మకమైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటైనప్పటికీ, అక్కడ లభించే ఆధునిక ఉద్యోగాలకు కావలసిన సాంకేతిక నైపుణ్యాలు గ్రామీణ యువతకు అందుబాటులో లేకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశ్రమలలో స్థానిక అభ్యర్థులకు 70 నుండి 80 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా స్థానిక యువతను తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం చొరవ చూపి, చెన్నారావుపేటలో తక్షణమే ప్రభుత్వ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

### గొడ్డలితో నరికి తండ్రిని హతమార్చిన కుమారుడు...

మహాముత్తారం, జులై 13, ప్రభాతవార్త



భూతగాదాల కారణంగా కన్నతండ్రిని కుమారుడే గొడ్డలితో నరికి దారుణంగా హతమార్చిన ఘోర సంఘటన మహాముత్తారం మండలంలో కలకలం రేపింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మహాముత్తారం మండలం మహబూబ్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం సారయ్య (65) అనే వృద్ధుడికి, అతని పెద్ద కుమారుడు రత్నం రవీందర్‌కు కొంతకాలంగా భూమి విషయంలో తగాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం తెల్లవారుజామున ఇద్దరి మధ్య వివాదం ముదరడంతో, ఆగ్రహానికి లోనైన రవీందర్ తన తండ్రి సారయ్యపై గొడ్డలితో ఘోరంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సారయ్యను స్థానికులు అంబులెన్స్‌లో భూపాలపల్లిలోని 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి చేరుకునే లోపే మార్గమధ్యలోనే సారయ్య మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి రెండో భార్య రత్నం పోసక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు అడవి ముత్తారం ఎస్ఐ గొర్ల రమేష్ కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ రమేష్ వివరించారు.

## పిల్లల ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకం



నెక్కొండ, జులై 13, ప్రభాతవార్త

పిల్లల ఎదుగుదల, ఆరోగ్యానికి నులిపురుగులు ఆటంకంగా నిలుస్తాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.రహేలాతస్వీర్ అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని అంగన్వాడి స్కూల్స్, ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్ జూనియర్ కళాశాలలో చదువుచున్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. మండల వ్యాప్తంగా ఉన్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సుమారు 7121 గాను 6720 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగిందన్నారు. స్కూల్ కు రాని పిల్లలకు 20వ తేదిన ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా నెక్కొండ మండల పరిధి లోని గ్రామపంచాయతీలలో స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్, పల్లె దాక్టర్లు, పబ్లిక్ హెల్త్ నర్స్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, అన్ని సబ్ సెంట ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ కార్యక్రమాన్ని అలంకానిపేట గ్రామ సర్పంచ్ నిరోష వైద్యాధికారి డా.అఖిల్‌లు ప్రారంభించారు. మొత్తం 95 శాతం చిన్నారులకు విద్యార్థులకు ఆల్‌బెండోజోల్ మాత్రలు వేయడం జరిగిందని వైద్యాధికారి పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.ఎస్ఐ

.బయ్యారం,ప్రభాతవార్త,జులై 13.

పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం, ఉప్పలపాడు, బాలాజీపేట, నర్సతండ, గరిమెళ్ళ పంచాయతీలలో వందలాది మందితో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు.మన ఊరు మన బాధ్యత అనే శీర్షికతో ప్రతీ ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించి మన ప్రాణాలను కాపాడుకోవాలని యస్ఐ ప్రశాంత్ బాబు వాహనదారులను కోరారు.ర్యాలీలో ప్రజలు ఆసక్తిగా పాల్గొన్నారు.నో హెల్మెట్ నో ఎంట్రీ అనే ఫ్లెక్సీలు చేతబూని రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ పాత్రపై ఎస్ఐ వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పానుగోత్ వెంకన్న,శివాజీ, సేవలాల్,మాలోత్ పార్వతి,వజ్జా భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు

మహాదేవపూర్, జూలై 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలంలో నిర్వహింస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) హెల్ప్ డిస్క్ కార్యక్రమాన్ని ఏఈఆర్ ఓ , మాజీ ఎంపీపీ బి. రాణిబాయి రామారావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలోని కుదురుపల్లి, ఏడపల్లి, మహాదేవపూర్, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, ఎలికేశ్వరం, బెగుళూరు, సూరారం, రాపల్లికోట, యాన్కపల్లి, అంబట్ పల్లి, పెద్దంపేట గ్రామాల్లో సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ... ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, నిష్పాక్షి కంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని అధికారులను కోరారు.ప్రజలు కూడా బీఎల్ఓలు అందజేసే ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూర్తి చేసి సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, సర్పంచ్ లు సమ్మిరెడ్డి, నీలరాణి, చంద్రశేఖర్ రెడ్డి, రాజయ్య, ధర్మకర్తలు అశోక్, పద్మ, బీ ఎల్ ఏ లు ఉస్మాన్ ఖాన్, రవిచంద్ర, సంతోష్, ఆమెర్ ఖాన్, బేగ్, నయుమొద్దీన్, బుర్రి శివరాజు, భాస్కర్ రెడ్డి, గంగయ్య, వేంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, బాలపోచం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## రహదారిపై విచ్చలవిడిగా ఇసుక లారీల పార్కింగ్

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత**

మహా దేవపూర్, జులై 13, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మద్దులపల్లి ప్రధాన రహదారిపై వందలాది ఇసుక లారీలు గంటల తరబడి విచ్చలవిడిగా. ఇష్టానుసారంగా రోడ్డుపై నిలిపివేయడంతో మద్దులపల్లి, పల్గుల, కుంట్లం గ్రామాల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై భారీ లారీలు గంటల తరబడి నిలిపివేయడంతో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రమాదాలు రోజురోజుకూపెరిగిపోతున్నాయని అన్నారు. ముఖ్యంగా పాఠశాల వాహనాలు,అత్యవసర సేవల కోసం వెళ్లే అంబులెన్స్‌లు సైతం సకాలంలో ప్రయాణించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ సమస్యని తక్షణమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సమస్యపై గతంలో సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రధాన రహదారిపై ఇసుక లారీల పార్కింగ్‌ను పూర్తిగా నిషేధించి, ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ను కోరారు.

## వైభవంగా శ్రీ అరుణాచల లింగేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ

**భారీగా తరలివచ్చిన భక్తులు.. అలరించిన వేదమంత్రోచ్ఛారణలు...**

మహాముత్తారం, జూలై 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని కాటారంమేడారం ప్రధాన రహదారి పక్కన గల వజీనేపల్లి శివారులోని అలుగు వాగు ఒడ్డున శ్రీ అరుణాచల లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. నాగమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కాలనాగ మహర్షి స్వామి చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణానికి వజీనేపల్లికి చెందిన ఆకుదారి సడవలి పోసక్క దంపతులు భూదానం చేయగా, ములుగుపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ శంకర్ నీరజ దంపతులు ఆలయ నిర్మాణ బాధ్యతలను చేపట్టారు. ఇందులో భాగంగా తొలి ఘట్టంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భారీ శివలింగాన్ని ప్రతిష్ఠించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితులు మోన స్వామి, కాలభైరవ స్వామి, రాజేష్ నాథ్ స్వామి, త్రికోవెల శ్రీనివాసచార్యులు, రామగుండం లక్షీ మ్నారాయణ శర్మ, వెంకటాచార్యులతో పాటు స్థానిక భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా మంత్రి శ్రీధర్ బాబు

**రూ. 1.20 లక్షల ఎల్ఓసీ అందజేత..**

**నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సింగారం**

**గ్రామానికి చెందిన విక్కికి భరోసా**

**కాటారం, జూలై 13, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే మంథని నియోజకవర్గం మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కోట విక్కి అనే యువకుడు తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక సహాయం కోసం బాధితుడి కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుని ఆశ్రయించగా, ఆయన తక్షణమే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,20,000/ విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ను మంజూరు చేయించారు. మంజూరైన రూ. 1.20 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆస్పత్రి సహాయకులు బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమకు అత్యవసర సమయంలో లక్షా 20 వేల రూపాయల వైద్య సహాయం అందించి, కొండంత భరోసానిచ్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి బాధితుడు విక్కి మరియు అతని కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా లక్కిరెడ్డి విహాన్వి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నర్సింగాపూర్‌లో ఘనంగా మొక్కల పెంపకం**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు**

**వినూత్నంగా జన్మదిన వేడుకలు**

**గ్రామంలోని అన్ని దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో**

**మొక్కలు నాటిన నాయకులు, యువత**

మహాముత్తారం, జూలై 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో లక్కిరెడ్డి ప్రణతి ప్రశాంత్ రెడ్డి దంపతుల పుత్రిక లక్కిరెడ్డి విహాన్వి రెడ్డి 2వ జన్మదిన వేడుకలు వినూత్నంగా జరిగాయి. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, విహాన్వి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సింగాపూర్ గ్రామంలోని అన్ని ప్రధాన ఆధ్యాత్మిక, ప్రభుత్వ ప్రాంతాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగ్గా: హనుమాన్ దేవాలయం, గ్రామ పంచాయతీ భవనం, లక్షీ మ్దేవర ఆలయం, పోచమ్మ టెంపుల్, సమ్మక్కసారలమ్మ గుడి, వినాయకుని టెంపుల్, పీరీలా టెంపుల్, స్థానిక మస్జిద్ మరియు చర్చి ప్రాంగణాల్లో నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా మొక్కల ను నాటారు. గ్రామంలోని అన్ని మతాల ప్రార్థనా మందిరాల్లో ఈ కార్య క్రమం జరగడం విశేషం. నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. చిన్నారి విహాన్వి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజానికి మేలు జరిగేలా ఇలాంటి కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సింగరేణి భరోసా యాత్రకు బయలుదేరిన బిజెపి శ్రేణులు

చిట్యాల, జూలై 13 ప్రభాతవార్త :



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే సింగరేణి భరోసా యాత్రకు మండల కేంద్రం నుండి బిజెపి శ్రేణులు సోమవారం భారీగా తరలి వెళ్లారు. వాహనశ్రేణిని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుండి సుమారు 500 మంది బిజెపి సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు,బూత్ అధ్యక్షులు, కమిటీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళినట్టు మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**1 నుండి 19 ఏళ్ల పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ**

కాటారం, జూలై 13, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ ఆదేశాల మేరకు కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ మోనిక మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత తగ్గుతుందని, పోషకాహార శోషణ మెరుగుపడి శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి చిన్నారికి ఈ మాత్ర అందేలా చర్యలు తీసుకుంటున్నామని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇందుకు సహకరించాలని కోరారు. మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మోనిక అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్ (చేతులు కడుక్కోవడం) ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ కార్యక్రమం సాగింది. ప్రిన్సిపాల్ నాగలక్షి మ్, వైస్ ప్రిన్సిపాల్ కల్పన, సరిత, స్టాఫ్ నర్స్ అభినయ, హెచ్.వి పద్మావతి, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ బండి శ్రీనివాస్, డాక్టర్ సుజాత, ఫార్మసిస్ట్‌లు మిల్కా, జమున, ఆశా కార్యకర్తలు స్వరూప రాణి, లత పాల్గొన్నారు.



## భూవివాదంలో రెండు కుటుంబాల సభ్యుల బైండోవర్

బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో వారసత్వభూమి వివాదకారణంగా శాంతిభద్రతలకు భంగంకలిగే అవకాశం ఉన్నందున రెండు కుటుంబాలసభ్యులను బచ్చన్నపేట తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గతంలో కూడా ఇరువర్గాలమధ్య వివాదాలకు సంబంధించి కేసులునమోదైన నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుచర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. భూమివివాదాలను చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా రెవెన్యూ అధికారులు లేదా న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగంకలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షునిగా అరుణ్‌గోపాల్

కొడకండ్ల, జూలై 13 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రానికి చెందిన స్వచ్ఛంద సంస్థ బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షునిగా అరుణ్ గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించిన రాపోలు వేణు నూతన కార్యవర్గసభ్యుల చేత పదవీప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ గౌరవాధ్యక్షునిగా కొండ్రాతి నరేష్, అధ్యక్షునిగా పసునూరి అరుణ్ గోపాల్, జనరల్ సెక్రెటరీగా చిలుపాని రవి, కోశాధికారిగా పసునూరి సురేష్, ఉపాధ్యక్షులుగా మమత రాణి, మైలపాక అంజి, కార్యదర్శులుగా సంధ్యారాణి, సుమన్ వల్లూరి, ఉపేందర్ మార్గం, శారద, కార్యవర్గ సలహాదారులుగా ఎర్ర వీరన్న, మార్గం సౌజన్య, గుర్రం రమేష్, గుగులోతు రాజేందర్, ఎస్కే అక్బర్, అన్నం అంబదాసు, అనపర్తి శోభన్ బాబు, ఎరుకలి రాజు ఎన్నికైనట్లు తెలిపారు.

## లయన్స్ సేవలు మరింత విస్తరించాలి - జిల్లా గవర్నర్ లయన్ నరహరి



జనగామ, జూలై 13 ప్రభాతవార్త :

సమాజంలో అవసరార్థులు ఉన్న ప్రతిచోట లయన్‌సేవ అందించాలని, లయన్స్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని నరహరి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల హాంకాంగ్‌లో జరిగిన 109వ లయన్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ మహాసభలో జిల్లా గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం జనగామకు విచ్చేసిన జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రథమ మహిళ అనిత దంపతులకు జనగామ పట్టణంలోని లయన్స్‌క్లబ్‌ల నాయకులు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆబాద్‌లయన్స్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సన్మానసభలో జనగామ, ఆబాద్, సూర్య, బి బాయ్స్, గ్రేటర్, కింగ్స్, డైమండ్స్, మిలీనియం లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రీజియన్ చైర్మన్ లయన్ జైన రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ సేవా కార్యక్రమాలు కొత్త ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రతినాయకుడు చిత్తశుద్ధితో కృషిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా గవర్నర్‌రాక సందర్భంగా "సేవారంభం" కార్యక్రమంలో భాగంగా ఆబాద్ లయన్స్ క్లబ్ సభ్యుల సౌజన్యంతో శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు రూ.2లక్షల విలువైన మౌళికవసతులను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో పాఠశాలకు 12కుర్చీలు అందచేశారు. డైమండ్స్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లింగాలఘనపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుద్ధిచేసిన తాగునీటి వాటర్ ప్యూరిఫైయర్, కుందారం పాఠశాలకు మైకోసెట్‌ను అందజేశారు. జనగామ, మిలీనియం, సూర్య, కింగ్స్ లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమాన్ని జిల్లా గవర్నర్ ప్రారంభించారు. గ్రేటర్ లయన్స్ క్లబ్ ప్రచురించిన పర్యావరణ పరిరక్షణ కరపత్రాలను, బి బాయ్స్ లయన్స్ క్లబ్ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ పుట్ట హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా.డి.లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పాము శ్రీనివాస్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్లు టి.నరేందర్, సెక్రెటేరియట్ సభ్యులు, జోన్ చైర్మన్లు, వివిధ విభాగాల క్యాబినెట్ సభ్యులు, పూర్వ రీజియన్ చైర్మన్లు, వివిధ లయన్స్ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులవిడుదలపై సంబరాలు



కొడకండ్ల, జూలై 13 ప్రభాతవార్త :

రైతుభరోసా నిధులను తొమ్మిది రోజుల్లోనే రైతులఖాతాల్లో జమచేసి పెట్టుబడిసాయం అందించడంపై కొడకండ్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా సోమవారం కొడకండ్ల మండలకేంద్రంలోని బస్టాండ్‌చౌరస్తాలో మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణసంచాకాల్చి మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికపరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు రైతుభరోసా నిధులను సకాలంలో అందించడంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, బోనస్ అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలకాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, వివిధగ్రామాల సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, వార్డుసభ్యులు, మహిళానాయకులు, యువజననాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాదుల జలాలు విడుదల చేయాలని డిమాండ్ - ఈనెల 15, 16న నిరసనలకు పిలుపు



బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :

దేవాదుల ప్రాజెక్టుద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్‌చేసి జనగామ జిల్లాలోని చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి రైతులకు సాగు, తాగునీరు అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి భూక్యా చందునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. జూలై 15, 16తేదీల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట నిర్వహించే రైతాంగ నిరసన కార్యక్రమాలను రైతులు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో రైతాంగ నిరసన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి తెలంగాణ రైతుసంఘం మండలఅధ్యక్షుడు ఎడబోయిన రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, భూక్యా చందునాయక్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే దేవాదుల ద్వారా గోదావరి జలాలను విడుదలచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు బోడపట్ల బాలరాజు, ఉప్పల గాలయ్య, గజ్వేల్లి రమేష్, చొక్కం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రజలకు నమ్మకం కలిగించాలి

జనగామ, జూలై 13 ప్రభాతవార్త :



తమ సమస్యలను అధికారులు తప్పకుండా పరిష్కరిస్తారు అనే నమ్మకాన్ని ప్రజలకు ప్రతిశాఖ అధికారులు కలిగించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలసమస్యలకు సంబంధించిన వినతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధితశాఖ అధికారులకు ఆయా వినతులను ఇచ్చి, క్షేత్రస్థాయిలో విచారణచేసి, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు కృషిచేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 335 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న పరీక్షలు వాయిదా

### - కొత్త తేదీలు ప్రకటించిన కాకతీయ విశ్వవిద్యాలయం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :

ఈనెల 14వ తేదీన నిర్వహించాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయం బి.టెక్ (ఆరవ సెమిస్టర్), ఫార్మ్‌డి మూడవ సంవత్సరం, బి.ఫార్మసీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన పరీక్షలను బి.టెక్ (ఆరవ సెమిస్టర్) – ఈనెల 27, ఫార్మ్‌డి మూడవ సంవత్సరం – ఈనెల25, బి.ఫార్మసీ రెండవ సెమిస్టర్ – ఈనెల20, బి.ఫార్మసీ ఆరవ సెమిస్టర్ – ఈనెల25 తేదీలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షాకేంద్రాలు, పరీక్షా సమయాల్లో ఎలాంటి మార్పులులేవని, విద్యార్థులు సవరించిన పరీక్షలషెడ్యూల్‌కు సంబంధించిన పూర్తివివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని ఆయన సూచించారు.

## ఆరవ రోజు ప్రశాంతంగా టీజీ సీపీగేట్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :

టీజీ సీపీగేట్–2026 ప్రవేశ పరీక్షలు ఆరవరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పీజీకోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహిస్తున్న టీజీ సీపీగేట్–2026 కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) ప్రవేశ పరీక్షలు ఆరవరోజు (జూలై 13) ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసినట్లు కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. ఈనెల13న నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఉదయం సెషన్‌లో ఎంఏ (ఇంగ్లీష్) కోర్సులకు 3530మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 2942మంది పరీక్షకు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లోఎంఎస్సీ–ఫిజిక్స్ కోర్సులకు 1110మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 902మంది పరీక్షరాశారు. సాయంత్రం సెషన్‌లో నిర్వహించిన ఎంఈడీ, ఎంఏ(లింగ్విస్టిక్స్) ప్రవేశ పరీక్షలకు 1499మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 1241మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. అన్నిపరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల వెల్లడించారు. ఈనెల 14న నిర్వహించనున్న పరీక్షల షెడ్యూల్‌ప్రకారం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సెషన్లలోవరుసగా ఎమ్మెస్సీ–కెమిస్ట్రీ, ఎంఏ–హిస్టరీ, ఎంఎస్సీ(టీసీఇఎస్ఎఫ్ఎస్ఎఫ్‌టీజీ అండ్ ఎం), ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్‌కోర్సుల ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు.

## అంబేద్కర్ స్టడీస్ ఇన్‌చార్జి సంయుక్త సంచాలకులుగా శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీస్‌కు ఇన్‌చార్జి సంయుక్త సంచాలకులుగా బయోటెక్నాలజీ విభాగంల్యాబ్ అసిస్టెంట్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ను నియమిస్తూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నియామకం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్–2002లో కాకతీయ విశ్వవిద్యాలయంలో బుక్ కీపర్‌గా ఉద్యోగజీవితాన్ని ప్రారంభించి, 2011లో ల్యాబ్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. 2010లో విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. 2009 నుంచి కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా, అఖిలభారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులుగా కూడా ఉన్నారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్ నియామకాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# పిల్లల నులిపురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యం మెరుగు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు.**

**ములుగు జిల్లాలో 73,444 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జూలై 13:** పిల్లల ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్యా ప్రగతిని మెరుగుపరచడమే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు తెలిపారు. సోమవారం ములుగులోని జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించారు. నులిపురుగులతో ఆరోగ్య సమస్యలు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక-మానసిక ఎదుగుదల మంద గించడం, పాఠశాలలకు హాజరు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ గోపాల్‌రావు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం ద్వారా నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ, విద్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమం కొనసాగుతోందని, ములుగు జిల్లాను నులిపురుగుల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 73,444 మంది పిల్లలకు మాత్రలు. జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగ అనేష్ మాట్లాడుతూ, జూలై 13న ప్రధాన కార్యక్రమం నిర్వహించగా, ఆరోగ్య కారణాలతో లేదా ఇతర కారణాల వల్ల గైర్హాజరైన విద్యార్థులకు జూలై 20న మాప్‌అప్ డే నిర్వహిస్తామని తెలిపారు. 1-2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి నీటిలో కలిపి, 2-3 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను చూర్ణం చేసి, 4-19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను నమిలి మింగేలా అందజేస్తున్నామని వివరించారు. జిల్లాలో మొత్తం 73,444 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి సంపత్, ప్రిన్సిపాల్ బి. నర్మదా బాయి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. స్వాతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, ఆర్‌బీఎస్‌కే వైద్యులు మల్లికార్జున్, శ్రీలత, ఎన్‌డీడీ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, జిల్లా ఫార్మసీ అధికారి వినోద్, ఉపాధ్యా యులు, హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## స్వగ్రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ డ్రైవ్26

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ములుగు జిల్లా అటవీ శాఖ మరియు ఇంచెంచెర్వుపల్లి గ్రామపంచాయతీ సహకారంతో స్వగ్రామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు గ్రీన్ డ్రైవ్ 26 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 1,000కు పైగా మొక్కలను నాటినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వగ్రామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్రి క్రాంతి రెడ్డి మాట్లా డుతూ భవిష్యత్ తరాలకు మనం అందించే అత్యంత విలువైన ఆస్తి పచ్చని ప్రకృతి అని, నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, చల్లని నీడ, పర్యావరణ సమతుల్యతను అంది స్తుందన్నారు. ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కలు నాటడమే కాదు, వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా తీర్చిదిద్దినప్పుడే ఈ కార్యక్రమం నిజమైన విజయాన్ని సాధిస్తుందన్నారు. భవిష్యత్ తరాల కోసం పచ్చని గ్రామాల నిర్మాణమే మా లక్ష్యం. అని తెలిపారు. సమాజం లోని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, గ్రామాలు పచ్చగా మారితేనే భవిష్యత్ ఆరోగ్యవంతంగా, సుస్థిరంగా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఉమా చంద్రశేఖర స్వామికి విశేష అభిషేకాలు

**మాస శివరాత్రి సందర్భంగా**

**మంగపేట శివాలయంలో భక్తుల రద్దీ.**





**మంగపేట ప్రభాతవార్త,జూలై 13:** మాస శివరాత్రి, సోమవారం, ఆరుద్ర నక్షత్రం ఒకే రోజు రావడంతో మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక అలంకరణతో స్వామివారిని భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి, సభ్యులు కళ్లెబోయిన సురేష్, చదా మల్లయ్య, కొమరగిరి సామ్రాజ్యం, కేశవరావు, అర్చకులు విశ్వవజ్జల నరేష్ శ ర్మ భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## వైభవంగా రుద్రాభిషేకం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జూలై 13:



మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయం లోని శివాలయంలో సోమవారం పరమశివునికి వైభవంగా రుద్రాభిషేకం నిర్వ హించారు. ఆరుద్ర నక్షత్రం సోమవారం ఒకేరోజు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పరమశివునికి పాలు, పెరుగు ,తేనె, నెయ్యి ,పంచ దార, గంగ జలాలతో, ఆలయ అర్చకులు ఆనంద్ పాండే ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భస్మాభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు సమర్పించారు .అనంతరం ప్రత్యేక అలంకరణ లో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్, వైద్యనాథ్, శ్రీనివాస్ ,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి నులి పురుగు నివారణ మాత్ర వేసుకోవాలి

ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో రాణించగలరు...

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేసిన కలెక్టర్

**ప్రభాతవార్త సుబేదారి:** 1 నుంచి 19 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యానికి నులిపురుగు నివారణ మాత్రను వేసు కోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ లోని మర్కజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో ఉత్తమ ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. పరీక్షల్లో ఆశించిన మార్కులు రాకపోవడానికి ప్రధాన కారణాల్లో ఒకటి అనారోగ్యం వల్ల పాఠశాలకు సరిగా హాజరు కాకపోవడమేనన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, పోషకాహారం శరీరానికి సక్రమంగా అందడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. నులిపురుగులు కడుపులో ఉన్నట్లయితే బరువు ఎత్తు పెరగకుండా ప్రభావం ఉంటుందన్నారు. కాబట్టి ఒకటి నుంచి 19 ఏళ్ల వయసున్న వారు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, సమయానికి నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండ జోల్ మాత్రలను వేస్తున్నట్లు పేర్కొన్నారు. నులి పురుగుల నివారణ మాత్ర వేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎలాంటి హానిచేయదని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం మాత్రను వేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థులు తమ చుట్టుపక్కల ఉన్నవారికి నులిపురుగుల నివారణ కోసం వేస్తున్న మాత్రను గురించి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండజోల్ ను పంపిణీ చేశారు. ఆ మాత్రను విద్యార్థులు నమిలి తిన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ సుమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సడన్ తనిఖీలు

## గనుల నుంచి గ్రామాల దాకా...

### కార్మికులతో టీ, నాయకులకు క్లాస్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** భూపాలపల్లి/ఖమ్మం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,నేడు ఉమ్మడి ఖమ్మంభూపాలపల్లి జిల్లాల్లో పర్యటించి అధికారులకు, పార్టీ శ్రేణులకు షాక్ ఇచ్చారు.తొలుత కొత్తగూడెం, మణుగూరు ప్రాంతంలోని కేంద్ర బొగ్గు గనుల్లో ఉత్పత్తి, భద్రతా ప్రమాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల నుంచి పూర్తి వివరాలు తీసుకున్న అనంతరం నేరుగా, పసర మీదిగా భూపాలపల్లి జిల్లాకు, వెళ్లే క్రమంలో సోమవారం సాయంత్రం సుమారుగా 6: గంటల35 నిమిషాల సమయం పసరకు చేరుకున్నారు.రోడ్డుపైనే టీ బ్రేక్... కార్మికులను పలకరించిన మంత్రి పసర వద్ద నిర్మాణంలో ఉన్న 163వ జాతీయ రహదారి పనులను పరిశీలించారు. ఎండలో శ్రమిస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి, టి బ్రేక్ సమయంలో వారితో కలిసి టీ తాగారు. కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకుని, "దేశ నిర్మాణంలో మీ పాత్ర కీలకం. మీ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి పసర ఎస్సై తాజుద్దీన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ క్రమబదీరించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.పార్టీ నేతలకు గట్టి సూచనలు అనంతరం గోవిందరావుపేట మండలం, ములుగు జిల్లా బీజేపీ నాయకులతో సమావేశమైన మంత్రి కిషన్ రెడ్డి, పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ ఇచ్చారు. "కేంద్రం ఇస్తున్న పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి. గ్రామ స్థాయి నుంచే పార్టీని బలపరచాలి. నాయకులంతా ప్రజల్లో ఉండాలి. అప్పుడే పార్టీ మరింత బలంగా ముందుకు వెళ్తుంది" అని స్పష్టం చేశారు...మంత్రి అకస్మిక పర్యటనతో స్థానిక అధికార యంత్రాంగం, పార్టీ శ్రేణుల్లో సందడి నెలకొంది. ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం, భూక్య జోహార్, రవీంద్ర చారి, గుగులోత్ స్వరూప, మండల మహిళా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, చందా జ్యోతి, తక్కలపల్లి దేవేందర్రావు,రాజు నాయక్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఓమ్రా, లలిత, సంపెల్లి గంగాధరరావు, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, మద్దినేని త్యాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదివిన బడిని నందనవనంగా మార్చిన పసర జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

### టాపర్ శృతి రెడ్డికి 15వేల ప్రోత్సాహం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సరతాము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు పసర జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం ముందుకు వచ్చింది. విద్యతో పాటు పర్యావరణాన్ని కూడా ప్రోత్సహించేలా వినూత్న కార్యక్రమాలతో అందరి ప్రశంసలు అందుకుంటోంది.2026 ఎస్ ఎస్ సి ఫలితాల్లో పాఠశాల పేరును దశదిశలా మారుమోగించిన విద్యార్థిని కొత్త శృతి రెడ్డిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆమె ఉన్నత చదువులకు ఆర్థిక అండగా నిలిచేందుకు భారీ ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. ప్రతిభకు తగ్గ ప్రోత్సాహం పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ సభ్యులు పైళ్ల శ్రీనివాస రెడ్డి రూ. 5,012లను, సంఘ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ బాబు గారు రూ. 10,116 లను నగదు బహుమతిగా అందజేశారు. మొత్తం రూ. 15,128ఆర్థిక సాయంతో పాటు మెమెంటోతో సత్కరించారు. "ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకు అడ్డురాకూడదు" అని ఈ సందర్భంగా సంఘ సభ్యులు పేర్కొన్నారు.బడి ఆవరణలో పచ్చని తోరణం అదే కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో పూల తోట, గార్డెనింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ బాబు, ముఖ్య ప్రతినిధి శ్రీ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "పాఠశాల అంటే చదువు మాత్రమే కాదు. అది మన జీవితంలో మధురమైన జ్ఞాపకం. ఆ జ్ఞాపకాన్ని పచ్చదనంతో నింపాలనే ఉద్దేశంతో ఈ తోటను ఏర్పాటు చేశాం" అన్నారు.పూల మొక్కల సువాసనలు విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచుతాయని, సీతాకోకచిలుకలు, పక్షుల రాకతో ప్రాంగణం మరింత అందంగా మారిందని తెలిపారు. "మొక్కలను పెంచడం ఎంత ముఖ్యమో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దడం కూడా అంతే ముఖ్యం" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ఇచ్చామన్నారు.ఈ సేవా కార్యక్రమాలు ఇతర పాఠశాలల పూర్వ విద్యార్థుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి కుమార్, కోశాధికారి బీరెడ్డి సాంబశివ, కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దం సుదర్శన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాస్ రెడ్డి, గోల్యాల నర్సిరెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# వెంకటాపురం మండలంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

**వెంకటాపురం,ప్రభాతవార్త**

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, విద్యాశాఖ అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్ల సమన్వయంతో ప్రారంభించారు.1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు వెంకటాపురం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ చేతుల మీదుగా జెడ్పీ హెచ్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ... సబ్బుతో చేతులు కడుక్కుందాం, జబ్బులకు దూరంగా ఉందాం అని పిల్లలకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా లక్ష్మీనగరం వసతి గృహంలో విద్యార్థినులకు అల్పాహారం ,భోజనం అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , వైద్యాధికారి భాస్కర్ , హెచ్ ఈ ఓ కోటిరెడ్డి , ఏ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.








# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో కృష్ణవేణి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట, బూర్గుపేట గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత బీఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల తహసిల్దార్ గిరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ భవాని ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నితీష్ ,బి ఎల్ ఓ లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల వల్ల పిల్లల శారీరక, మానసిక సమస్యలు మెరుగుపడతాయి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



ఆల్బెండజోల్ మాత్రల వాడటం వల్ల పిల్లల శారీరక ఎదుగుదల మానసిక సమస్యలు మెరుగుపడతాయని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం రోజున నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మండల పరిధిలో గల 53 అంగన్వాడీ కేంద్రాలు, 57 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ద్వారా 4305 మంది 1 19 వయసు కలిగిన పిల్లలకు సోమవారం రోజున ఆల్బెండ జోల్ మాత్రలు మింగించడం జరిగిందని తెలిపారు. అలాగే సోమవారం రోజున వేసుకొని పిల్లలకు తిరిగి ఈనెల 20వ తేదీ మాప్ ఆప్ రోజున వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో నూతన ఫోటో స్టూడియో ప్రారంభించిన సర్పంచ్

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో బక్కి కళ్యాణి నాగరాజు దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటో స్టూడియోను మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు కొబ్బరి కాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారం భించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఫోటో సేవలను సరసమైన ధరలకు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వనమా శ్రీనివాస్,కాగితపు దేవేందర్,పిండి రవి యాదవ్,తోటకూరి శ్రీకాంత్,అంకం మహేందర్,బక్కీ నవీన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మలాపూర్ లో ఘనంగా జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం

కమలాపూర్: ప్రభాత వార్త.

జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కమలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల విభాగంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్ , కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎస్. నాగరాజు, కమలాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి దెబ్బతింటుందని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి జాతీయ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, చేతులు కడుక్కునే అలవాటు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వస్తుందని, ఈ



మాత్రల వల్ల శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. వైద్యాధికారి డా. ఎస్. నాగరాజు మాట్లాడుతూ ఈరోజు ఎవరైనా మాత్రలు వేసుకోలేకపోతే జులై 20వ తేదీన నిర్వహించే "మోప్ అప్ డే" కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని మాత్రలు తీసుకోవాలని కోరారు. 100 లక్ష్య సాధన దిశగా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం, హెల్త్ సూపర్వైజర్ అమృతమ్మ, స్టాఫ్ నర్సులు మల్లిక, జమున, ఆశా కార్యకర్తలు ప్రేమలత, రేణుక, పాఠశాల సిబ్బంద విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పిల్లలందరూ వరుసల్లో నిలబడి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని, చేతులకు గుర్తుగా సిరా వేసుకున్నారు.




## ఎల్కతుర్తి-దామెర ఎన్ హెచ్ రహదారిపై అసంపూర్తి డ్రైనేజీ పనులు

బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి జులై 13(ప్రభాత వార్త )

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం నుండి దామెర గ్రామానికి వెళ్లే విబీ 765డీబి ప్రధాన రహదారిపై చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ఎల్కతుర్తి నుండి దామెర వెళ్లే మార్గం ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారిందని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన లోతైన గుంత తవ్వి పనులను మధ్యలోనే నిలిపివేయడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో ప్రజలు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. డ్రైనేజీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల సమస్య పెరిగి ప్రజారోగ్యానికి కూడా ముప్పుగా మారిందన్నారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి కారణం విబీ 765డీబి అధికారుల పర్యవేక్షణ లోపమా? లేక పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, భద్రతా చర్యలు పాటించకపోవడం బాధాకరమన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయడంతో పాటు రహదారిని పూర్తిగా మరమ్మతు చేసి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు.

## శ్రీ పశుపతినాథ్ ఆలయం లో శివరాత్రి ఆరుద్ర నక్షత్ర పూజలు

ఎల్కతుర్తి, జులై 13(ప్రభాతవార్త

)హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో సోమవారం శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి పంచామృత సహిత మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, విశేష అర్చనలు, మహామంగళహారతి నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్య సమర్పణ చేసి, ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మారుమోగగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర పర్వదినాన భక్తితో రుద్రాభిషేకం, బిల్వార్చన చేయడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఈ



పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## దోపిడీకి పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన హనుమకొండ పోలీసులు



జులై 13, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :

దోపిడీకి పాల్పడ్డ ముగ్గురు నింతులను ఆదివారం అర్ధరాత్రి రెండు గంటలకు హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ప్రధాన నిందితుడు అయిన గూగులోత్ సురేందర్ లోహిత గ్రామం సంగెం మండలం చెందిన వాడు, ప్రస్తుతం న్యూ సైన్స్ డిగ్రీ కాలేజ్ యందు చదువుతున్నాడు. స్నేహితుల ద్వారా నిందితుడు మద్యానికి బానిస అయ్యాడు. ది 11072026 రోజున అదే ఊరు కి చెందిన తన దోస్తు అయిన గూగులోత్ శ్రీరామ్ తో కలిసి మద్యం తాగిన తరువాత గూగులోత్ శ్రీరామ్ హన్మకొండ లో ఉన్న తన బామ్మర్ది అయిన భూక్యా వెంకటేష్ వద్దకు వెళదాం అనుకొని ఇద్దరు కలిసి స్కూటీ తీసుకొని రాత్రి హన్మకొండలో భూక్యా వెంకటేష్ ఇంటి వద్దకు వెళ్ళి అతడిని తీసుకొని బయటికి వెళ్లి, మళ్ళీ ముగ్గురు కలిసి మందు తాగుదామనుకున్నారు, కాని వాళ్ళ దగ్గర డబ్బులు తక్కువగా ఉండడంతో రోడ్డు మీద ఒంటరిగా వెళ్లే వాళ్ళని బయపెట్టి డబ్బులు గుంజుకోవాలని ముగ్గురు నిర్ణయించుకొని, ఆదివారం తెల్లవారుజామున అర్ధరాత్రి 2 గంటల సమయంలో పెద్దమ్మగడ్డ మోరీ వద్ద ప్రక్కన ఒక డీసీఎం లో పడుకొని ఉన్న బాధితున్ని కిందికి గుంజి లాగి ముగ్గురు కలిసి అతడిని పిడిగుద్దులు గుద్ది ఇష్ట రీతిగా చేతులతో కొట్టి అతని జేబులో ఉన్న 1700 రూపాయలు గుంజుకున్నారు. ఇంకా సరిపోక అరే ఇంకా డబ్బులు మాకు కావాలి, మీ ఓనర్ కి ఫోన్ చెయ్ మేము మాట్లాడుతాము అనగా వెంటనే బాధితుడు వాళ్ళ ఓనర్ కి ఫోన్ చేసి ఇవ్వగా, నిందితులు ఓనర్ తో బూతు మాటలు తిడుతూ ఇక్కడ ఎలా బండి పార్క్ చేస్తారురా ఇక్కడ డిఎస్పి ఉన్నాడు, వచ్చి ఫైన్ కడుతువు రారా అని బెదిరించినారు, తర్వాత అట్టి ఓనరు మరియు ఇంకొక వ్యక్తి రావడం చూసి నిందితులు అక్కడి నుండి స్కూటీపై పారిపోయినారు. నిందితులు స్కూటీపై వెళ్తుండగా బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా ఎస్సై కిషోర్ మరియు సిబ్బంది అట్టి నిందితులను పట్టుకొని వారి నుండి నేరానికి ఉపయోగించిన స్కూటీ మరియు బాధితుడి నుండి దోపిడీ చేసిన 1700 రూపాయలని స్వాధీన పరచుకొని నిందితులను రిమాండ్ కి తరలించినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభా కనబరిచిన ఎస్ఐ కిషోర్ మరియు సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందించారు

## రోడ్డు ప్రమాదంబట్టల వ్యాపారి మృతి



ఎల్కతుర్తి జులై 13(ప్రభాతవార్త )

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బట్టల వ్యాపారి మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన పోగుల ప్రసాద్ హనుమకొండలో బట్టలు ఖరీదు చేసుకొని తన టీవీఎస్ వాహనంపై తిరిగి ఇంటికి వెళుతుండగా టీ జి 03 సి 0531 గల వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు స్థానికులు మరియు పోలీసులు తెలిపారు. కారు నడుపుతున్న వ్యక్తి మల్లారం గ్రామానికి చెందిన వారిని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నరసింహారావు తెలిపారు

## జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

జులై 13, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌ను భారీ ఎత్తున ముట్టడించారు. ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి.వి. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దయాసాగర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రెడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు కేటాయించి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని, రద్దయిన రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వమే ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఆందోళన అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు బొక్క దయాసాగర్, చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి ఈసనపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సహాయ కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్, రాజు, వలీ పాల్గొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ అనిల్ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి హుస్సేన్, సంపత్, రాజేందర్, పరకాల నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగేందర్, సెక్రెటరీ దాసరి విజయ్, కోశాధికారి దేవేందర్, అశోక్, సుమన్, మనోహర్ పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



# భరోసా కేంద్రానికి వచ్చిన వారికి భరోసా కల్పించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్**



**వరంగల్ క్రైం జులై 13 ప్రభాతవార్త**

భరోసా కేంద్రానికి వచ్చే బాధితులకు కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాస చర్యలు అందిస్తూ భరోసా కల్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అధికారులకు సూచించారు. సోమవారం రంగంపేటలోని వరంగల్ భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు. కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు ఇతర బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందించే భరోసా కేంద్రం ప్రజలకు మరింత చేరువ అయ్యేలా కృషి చేయాలనీ అన్నారు. కావాలని, ప్రతి కేసును నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూడాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భనలో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, భరోసా కేంద్రం ఇన్స్ స్పెక్టర్ సువర్ణ, మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ సూర్య ప్రసాద్, భరోసా ఎస్.ఐ కిరణ్మయితో పాటు కౌన్సెలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి

**ఇండ్లు,ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించాలి**

**రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, దయాసాగర్**



**వరంగల్ సిటి జూలై13 ప్రభాతవార్త**

అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఆంక్షలు లేకుండా అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలని,జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు,ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కార్యదర్శులు ఈ. చంద్రశేఖర్,బొక్క దయాసాగర్ అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి,టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఇన్చార్జి ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు,ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా వైద్య సేవలు అందించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రో రైల్ పాసులను సైతం ఉచితంగా ఇవ్వాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పని ప్రదేశం నుంచి ఇంటికి రాత్రి వేళలో రవాణా సౌకర్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడులను నియంత్రించాలని, జిల్లాల్లో అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 న జరుగబోయే ఛలో ఐ అండ్ పీఆర్ కార్యాలయంఖి కార్యక్రమానికి జర్నలిస్టులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తోందని చెప్పారు. కానీ ఏ ఒక్క జర్నలిస్టుకు అన్యాయం జరుగకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి మంత్రి కొండా సురేఖ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ ను ప్రైవేట్,కార్పొరేట్ యాజమాన్యాలు పరిగణలోకి తీసుకొనేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఈసీ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు,వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్,కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కొమ్ము రాజు,కే వెంకట్, మెదరబోయిన శ్రీనివాస్, విజయ్ భాస్కర్ రెడ్డి, కుంటమల్ల అరవింద్,గడ్డం భాస్కర్,బీ.కిరణ్,కల్లెపు వెంకటేశ్వర్లు,మచ్చిక రమేష్,నాగరాజు,ఈదుల కృష్ణ,అజార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు



**వరంగల్ సీటి జూలై13 ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్ పరిధి వినాయక కాలనీలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు.వినాయక కాలనీ మాజీ అధ్యక్షులు దేశబైనా రాజేశ్వర్,ఉపాధ్యక్షులు మేకల నర్సింగ్ ల ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ,తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందునే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం,గుర్తింపు ఉంటుందని హామీ ఇస్తూ, రానున్న రోజుల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నరేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ మాజీ అధ్యక్షులు పొగాకు సందీప్,పరదేశి రాజేష్,ధోనికాల ప్రవీణ్, దస్తగిరి,మటెటి శ్యామ్, పసునూరి సువర్ణ, సీతారాయుడు,నూక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

**బయ్యారం,జూలై13,ప్రభాతవార్త:**



పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సింగారం అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు నులిపురుగుల నివారణ తప్పనిసరి అని తల్లిదండ్రులు ప్రభుత్వం నిర్వహించే డివార్మింగ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ, స్కూల్ చైర్మన్ స్వరూపరాణి, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో నులిపురుగుల నివారణ మందు పంపిణీ

**బయ్యారం,జూలై13,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రంలోని చిన్నపిల్లలకు వయస్సు ప్రాతిపదికన మాత్రలు అందజేశారు. పిల్లల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరై తమ పిల్లలకు మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిహెచ్‌సి సూపర్‌వైజర్ అన్నా మేరీ, కృష్ణచైతన్య, ఏఎన్ఎం భూలి, నవీన, ఆశా వర్కర్ యమునా, రమణ పాల్గొన్నారు.

## శిథిలమైన ప్రహరిగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్**

**బయ్యారం,జూలై13,ప్రభాతవార్త:**

బయ్యారం మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిథిలమైన ప్రహరీగోడ కూలిపోవడంతో ఆ గోడ స్థానంలో నూతన ప్రహరీగోడను నిర్మించాలని బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ అధికారులను కోరారు. సోమవారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శిథిలమైన గోడను సర్పంచ్ పరిశీలించి మాట్లాడుతూ శిథిలమైన గోడ స్థానంలో తక్షణమే ప్రహరీగోడ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపసర్పంచ్ ఉమ, వార్డు సభ్యులు పెద్దినేని శాంత తదితరులు పాల్గొన్నారు.

# " గెట్ ఇట్ వైట్ " గ్రామర్‌పుస్తకం ఆవిష్కరించిన కలెక్టర్

**- విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు అందచేత**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగడంతోపాటు విద్యారంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే ఆరోగ్యం, ప్రాథమిక విద్యానైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జనగామ మండలంలోని చౌడారం మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు స్వయంగా అందించారు. ఈ నేపథ్యంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మందులు చిన్నారులు, యువత ఆరోగ్యంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వినియోగం ద్వారా రక్తహీనత



నియంత్రణతో పాటు శరీరంలో పోషకాల గ్రహణశక్తి మెరుగుపడి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, రోగనిరోధక శక్తి పెరుగుతాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పిచ్చిమొక్కలు పెరగకుండా తొలగించి, పరిశుభ్రతను పాటించాలని అధికారులను ఆదేశించారు.

**- గెట్ ఇట్ వైట్ గ్రామర్‌పుస్తకం ఆవిష్కరణ..:**

పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ అకాడమీ తరగతుల బోధనా విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ప్రతివిద్యార్థి తరగతిస్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో కలెక్టర్ స్వయంగా రూపొందించిన "గెట్ ఇట్ వైట్" ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై పట్టుపెంచేందుకు గ్రామర్, పదజాలం(ఒకాబులరీ), కాలాలు (టెన్సెస్), వాక్య నిర్మాణంపై పట్టుసాధించడం ఎంతో అవసరమన్నారు. "ఫాస్ట్ మ్యాథ్స్" పుస్తకంలోని ప్రతి అంశాన్ని ప్రతిరోజూ విద్యార్థులకు బోధించాలి అని కలెక్టర్ సూచించారు. గణితంలో ప్రాథమిక సూత్రాలు, లెక్కలపై అవగాహన పెంచడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సులభంగా సిద్ధం కావచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, మంచి ఫలితాలు సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# "క్యాచ్ ది రైన్"పై అవగాహన

**- వర్షపు నీటి సంరక్షణతోనే భవిష్యత్‌కు నీటిభద్రత**

**జనగామ టౌన్, జూలై 13 ప్రభాతవార్త :**

వర్షపునీటి ప్రతిచుక్కను సద్వినియోగం చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం చేపట్టిన "క్యాచ్ ది రైన్ - వర్షపు నీటి సంరక్షణ" కార్యక్రమంలో భాగంగా జనగామ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంపొందించడం, వర్షపు నీటి ప్రాధాన్యతను తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. రాజశేఖర్ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ వర్షపు నీటిని వృథాకాకుండా సేకరించి భూగర్భ జలాల్లోకి ఇంకేలా చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు తాగునీటి కొరతను నివారించవచ్చని వివరించారు. ప్రతీఇంటిలో, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడంవల్ల భూగర్భ జలాలమట్టం పెరగడంతోపాటు పర్యావరణ సమతుల్యత కూడా కాపాడబడుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వంటి సమస్యలను అధిగమించేందుకు వర్షపునీటి సంరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. నీటివృథాను పూర్తిగా నివారించాలని, అవసరమైన మేరకే నీటిని వినియోగించే అలవాటు ప్రతిఒక్కరిలో ఉండాలని



అధికారులు సూచించారు. చిన్నవయస్సు నుంచే విద్యార్థులు నీటిసంరక్షణపై అవగాహన పెంపొందించుకుని, తమ కుటుంబ సభ్యులను కూడా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థల ఏర్పాటు వైపు ప్రోత్సహించాలని కోరారు. ప్రతిపౌరుడు నీటి సంరక్షణలో భాగస్వామి కావాలని, ప్రకృతి ప్రసాదించిన ప్రతి వర్షపు చుక్కను భవిష్యత్ అవసరాలకోసం భద్రపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొని వర్షపు నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని నీటి వనరుల పరిరక్షణకు తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధులగుట్ట మహాగిరి ప్రదక్షిణలో ఎమ్మెల్యే

**- శివనామస్మరణతో మారుమోగిన పుణ్యక్షేత్రం**

**- సిద్ధేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కృషి**

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య**

**బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటూరు శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానాన్ని ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధులగుట్టపై నిర్వహించిన మహాగిరి ప్రదక్షిణలో కుటుంబసభ్యులు, భక్తులతోకలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ కొడవటూరు సిద్ధేశ్వరస్వామి దేవస్థానం తెలంగాణలో ప్రముఖ శైవక్షేత్రంగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం తరఫున తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. భక్తులకు తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విశ్రాంతి సౌకర్యాలు తదితర మౌళికవసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రదక్షిణ సందర్భంగా సిద్ధులగుట్ట ప్రాంతమంతా "ఓం నమఃశివాయ" నామస్మరణతో మారుమోగింది. వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో మహాగిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో చిందంవంశీ, గ్రామ సర్పంచ్ నీలకవిత-మురళి, దేవస్థానం చైర్మన్ ఈదులకంటి వెంకటరెడ్డి, డైరెక్టర్లు పుట్ట నర్సింలు, చిక్కుడు మల్లేశం, జ్యోతి ఉమాపతి, ఎలికట్టె శాంతయ్య, దాచేపల్లి రాజయ్య, మినులాపురం జలంధర్, దామెర సురేష్, శ్రీపతి ప్రభాకర్, పరిదే సత్తయ్య, కందుకూరి సందీప్, మండలోజు కృష్ణమూర్తి, ప్రధాన పూజారి ఓం నమశివాయ, ఆలయ జూనియర్ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి, సిబ్బంది భానుప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామపెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక రవాణాను ప్రశ్నించగా దాడిచేశారని రైతు ఫిర్యాదు

**బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన రైతు తుప్పతి బాలయ్య తనపై దాడి జరిగిందంటూ బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతు బాలయ్య ఫిర్యాదు ప్రకారం.... పోచన్నపేట గ్రామశివారులోని సర్వే నంబర్ 581సమీపంలో ఇసుకతరలిస్తున్న వాహనాన్ని ఆపి తమపొలాల సమీపంలోని భూమిపానాది నుంచి ఇసుక ఎందుకు తరలిస్తున్నారని ప్రశ్నించగా కాశీనగర్‌కు చెందిన మహేందర్ అనేవ్యక్తి కర్రతో తనపై దాడిచేసి గాయపరిచినట్లు పేర్కొన్నారు. పోలీసుల సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుకరవాణాపై కూడా దర్యాప్తు చేపట్టాలని రైతు కోరారు.

# జనగామ వార్త



## ఏకరూప దుస్తులు త్వరగా పంపిణీచేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియ ఎట్టిపరిస్థితుల్లోనూకూడా ఆలస్యం లేకుండా అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యంలేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌళికసదుపాయాలు, సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఏకరూప దుస్తులకుట్టు పనులు సకాలంలో పూర్తిచేసి, విద్యార్థినులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 15వ తేదీన ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకరూప దుస్తులపంపిణీ కార్యక్రమం చేపట్టాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియాబేగం, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక-మొరం ట్రాక్టర్‌ను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్



**జనగామ టౌన్, జూలై 13 ప్రభాతవార్త :**

జిల్లాలో నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను పారదర్శకంగా, వేగంగా, సులభతరంగా అందించేందుకుగాను రూపొందించిన ఈ-సాండ్ పోర్టల్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. సోమవారం చౌడారం మోడల్‌పాఠశాల సందర్శనలో భాగంగా దారిమధ్యలో అటువైపుగా వెళ్తున్న ఇసుక, మొరం ట్రాక్టర్‌లను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీచేసి, వారిదగ్గర ఆన్‌లైన్ కూపన్‌లు ఉన్నాయా.. లేవా.. అని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాజిల్లాలో పలు నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మొరం వంటి ఖనిజాలను ప్రజలు సులభంగా బుక్ చేసుకునే విధంగా ఈ-సాండ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అక్రమ ఇసుక, మొరం రవాణాను అరికట్టడం, ప్రజలకు పారదర్శకంగా ఖనిజాల సరఫరా చేయడం ఈ-సాండ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ-పోర్టల్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఇసుకను నిర్ణీతధరలకు అందించడంతోపాటు అక్రమ రవాణాపై సమర్థవంతమైన నియంత్రణ కూడా ఉండాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంచేశారు.

# ప్రజా ప్రభుత్వానికే ప్రజా ఆదరణ: ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆదరణ పెరిగిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజుల ఆధ్వర్యంలో ఐదవ వార్డు సభ్యురాలు పాల బిందెల శిరీష చిరంజీవి దంపతులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదే గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎండి పర్వీన్ వాజిద్ సైతం వారి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వీరికి ఎమ్మెల్యే దొంతి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఈ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకి అసలైన గుర్తింపు వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చూస్తూ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. నిరంతరం సంక్షేమ పథకాలు అర్హులకు అదే విధంగా అభివృద్ధి పనులు వడివడిగా జరిగేలా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బలబద్ర రాజు రాపర్తి అనిల్ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్స్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు, రైతుల రక్తాన్ని వంటలపై చల్లి పండించాలని చెప్పడం ముఖ్యమంత్రి యొక్క మానసిక స్థితి ఒక రక్త పిశాచిల కనబడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతులు కరువు కష్టాలలో ఉంటే రేవంత్ రెడ్డి మాత్రం ప్రతిపక్ష నాయకులను, రైతులను కోసి ఆ రక్తం కళ్ళ చూస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు.ఇలాంటి భాష స్వయంగా ఒక ముఖ్యమంత్రి ,హోం మంత్రిగా ఉంటూ మాట్లాడటం హింసను ప్రేరేపించడమే అవుతుందన్నారు.గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ , కెసిఆర్ పైన ఉన్న కోపంతోనే రైతులకు నీళ్లు ఇవ్వడం లేదన్నారు.కాళేశ్వరం పైన దుష్ప్రచారం చేస్తూ రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్‌ను తిడుతూ కాలం



గడుపుతున్న రేవంత్ రెడ్డికి భవిష్యత్తులో రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాగునీటి ప్రాజెక్టుల పైన సరైన అవగాహన లేదు వాటిని ఉపయోగించే సామర్థ్యం లేదన్నారు.రిటైర్డ్ ఇరిగేషన్ అధికారులను, తెలంగాణ మేధావులను జైలుకు పంపించాలని అవమానిస్తూ మాట్లాడటం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి వ్యాఖ్యలు స్పష్టంగా తీవ్రమైన నేరలా కిందకు వస్తున్నందున, చట్ట ప్రకారం స్థానిక పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. చట్టం ప్రతి పౌరుడికి సమానమే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నంత మాత్రాన ఎవరికి హింసను, ప్రేరేపించే హక్కు ఉండదన్నారు.కావున మా అభ్యర్థనను పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత బీఎన్ఎస్ 2023 లోనే సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేసి నిష్పాక్షపాతంగా దర్యాప్తు జరపాలని కోరుతున్నామన్నారు. అలాగే ముప్పు పొంచి ఉన్న సదర్ నేతలు వారి కుటుంబ సభ్యులు,తెలంగాణ రైతు సమాజానికి తగ్గిన రక్షణ కల్పించేలా తగు చర్యలు అత్యవసరంగా తెలుసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు 16 వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్,21 వ వార్డు కౌన్సిలర్ శివరాత్రి స్వామి,26 వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నట్టల నివారణ దినోత్సవం విజయవంతం

నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త

జాతీయ నట్టల (నులిపురుగుల) నివారణ దినోత్సవం సోమవారం నల్లబెల్లి మండలం లో విజయవంతం అయ్యింది. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల పరిధిలోని ఉన్న గ్రామాలలో సంవత్సరం బాలబాలికల నుండి 19 సంవత్సరాల వయసు వరకు నట్టల నివారణ మందు వేసినట్లు స్థానిక వైద్యాధికారి పిబి ఆచార్య పేర్కొన్నారు. ఇప్పటివరకు 91 శాతం పూర్తయినట్లు ఆయన తెలిపారు. నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని 4291 బాల బాలికలకు గాను 3558 మందికి నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.



మండలంలోని మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలోని గ్రామాలలో నట్టల నివారణ మందుల పంపిణీ 93 పూర్తయినట్లు స్థానిక వైద్యాధికారి జ్యోతి పేర్కొన్నారు. ఈ వైద్యశాల పరిధిలోని గ్రామాలలో 3215 బాల బాలికలకు గాను 2924 మంది బాలభారతలకు మందు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచులు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించగా వైద్య సిబ్బంది మందుల పంపిణీ కొనసాగించారు.మొత్తంగా నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు వైద్యాధికారులతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

నిబంధనలు పాటించకుండా అక్రమార్గనలకు పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అధిక ధరలకు, చెప్పిన దగ్గరే కొనాలంటూ హుకుం జారీ చేస్తుండటం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్స్, షూ మొదలు విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువులు (స్కూల్ పేరుతో బ్యాగ్స్) ఒక షాపు ఏర్పాటు చేసి విక్రయించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, ఈ క్రమంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు పేరెంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రైవేట్ స్కూళ్లు చేస్తున్న దోపిడీపై పోరాడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ లేదని ఆరోపించారు. నర్సంపేట పట్టణంలోని పలు శాఖల దృష్టికి తీసుకెళ్లినా స్పందన శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి విచారణ చేయాలని వారు కోరారు.

# నర్సంపేట వార్త

## ఎన్యూమరేషన్ సెంటర్‌ను పరిశీలించిన అధికారులు



నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని 10 వార్డుల్లో 172 బూత్ ఎన్యూమరేషన్ సెంటర్ ని ఆర్డీవో ఉమారాణి, ట్రేనీ డిప్యూటీ కలెక్టర్ శృతి సోమవారం సందర్శించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, 172 పోలింగ్ స్టేషన్ లో బిఎల్ఓ లు, బిఎల్ఎలు ఎస్ఐఆర్ ప్రక్రియ ఆధ్వర్యంలో ఈ ఓటరు చైతన్య కార్యక్రమాన్ని బాగా నిర్వహిస్తున్నారని అన్నారు. వార్డులోని ప్రజలకు ఓటరు నమోదు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారుని అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను క్షేత్రస్థాయిలోనే నింపించి, ప్రజలకు పూర్తి సహకారాన్ని అందించడం అభినందనీయం అని అన్నారు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని 10 వార్డులో బీఎల్‌వోలు విజయవంతంగా 11 రోజులుగా సెంటర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు, జాబితాలో పేరు లేని వారు, చిరునామా మార్పు, వివరాల సవరణ వినియోగించుకోవాలని కోరారు. 172 బూత్ ఎక్కువగా అప్లికేషన్లు ఆన్లైన్ చేశారని, మొత్తం పూర్తయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ సంజీవ, బీఎల్‌వో సువర్ణ, బీఎల్ఏలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మాదన్నపేటకు సత్వరమే నీటిని అందిస్తాం



నర్సంపేట, జులై 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీకి చెందిన మాదన్నపేట 1వ వార్డులోని రెండు నల్లాల బావులు నీరు లేక పూర్తిగా ఎండిపోవడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కౌన్సిలర్ కొత్తకొండ మేఘనశ్యామ్‌ల ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలై గత కొన్ని రోజులుగా వర్షాలు కురవక మాదన్నపేటకు నిత్యం నిరంధించే బావులు ఎండిపోగా ఎమ్మెల్యే సహకారంతో మాదన్నపేట చెరువు నుండి మోటర్లు పైపుల ద్వారా భావులను నింపి నీరు అందించే చర్యలు నేటి నుండే చేపట్టడం జరిగిందని రేపటి నుండి మాదన్నపేటకు సరిపడే నీటిని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చంద్రమోహి, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, పున్నం నర్సిహంరెడ్డి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# రేషన్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, జూలై 13, ప్రభాత వార్త

భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో నూతన రేషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై రేషన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని చెప్పి లబ్ధిదారులను మోసం చేసిందని, నాణ్యతలేని దొడ్డు బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేసిందని విమర్శించారు. కానీ



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందేలా పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ, స్థానిక సర్పంచ్ తిరుపతి రెడ్డి, రేషన్ షాప్ నిర్వాహకులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## రేగొండలో ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం

రేగొండ జూలై 13 ప్రభాతవార్త :



పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనతను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని రేగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమా బిందు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తో పాటు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉచితంగా నట్టల గోళీలను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి విద్యార్థికి అక్కడికక్కడే గోళీ మింగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందు మాట్లాడుతూ నట్టల గోళీ వేయడం వల్ల పిల్లల ఎదుగుదల, చదువులో ఏకాగ్రత పెరుగుతుంది అని అన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మిస్ అయిన పిల్లలకు నేడు గోళీలు ఇస్తామని ఆమె తెలిపారు. సర్పంచ్ వారణాసి మోనిక, ఏఎన్ఎం యాదలక్ష్మి, ఆశా వర్కర్లు సుభద్ర, స్వప్న, రజిత, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలను విధిగా వేయించాలి

**తహసిల్దార్ వసంతరావు**

చిట్యాల, జూలై 13 ప్రభాతవార్త :



నులిపురుగుల నివారణ మాత్రాలను పిల్లలకు విధిగా వేయించాలని తాహసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీలు అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల/ కళాశాల విద్యార్థినిలకు ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రాగల్ల మోనిక ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండాజోల్ ) వేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి, ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, ఆశా వర్కర్ సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నట్టల మందును పంపిణీ

భూపాలపల్లి, జూలై 13, ప్రభాతవార్త



ప్రపంచ నట్టల నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నట్టల మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెట్టెలమందును పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, హెల్త్ అసిస్టెంట్ రావుల శ్యాం ప్రసాద్, ఏఎన్ఎం సాయి సుధా, హెచ్ వి శ్రీదేవి, హెడ్ మాస్టర్ సమ్మయ్య తదితరు పాల్గొన్నారు

## సర్ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ

భూపాలపల్లి, జూలై 13, ప్రభాతవార్త




ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవసరమైన సమాచారం అందించేందుకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన సర్ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించి ఓటర్లకు అవసరమైన సమాచారం, దరఖాస్తులపై సందేహాలు, ఇతర సమస్యల నివృత్తి కోసం ఈ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు తమకు ఉన్న సందేహాలను ఈ కేంద్రంలో సంప్రదించి సమగ్ర సమాచారాన్ని పొందాలని ఆయన సూచించారు. తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, జీపిఓ కిరణ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సాగర్, శ్రావణ్, రాజ్ కుమార్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసలైన ఉద్యమకారులను గుర్తించాలి

భూపాలపల్లి, జూలై 13, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో పోరాటాలు ఉద్యమం చేసిన అసలైన ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారులు జోగుల సమ్మయ్య అన్నారు. బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పీక కిరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జోగుల సమ్మయ్య హాజరై ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ని స్వాగతిస్తూ, ఈ కమిటీ నిజమైన ఉద్యమ కారులను గుర్తించే విషయంలో ప్రజాసంఘాల ఆలోచనలు, సూచనలు తీసుకోవాలని తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుల ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల కుటుంబాలను గుర్తించాలని కోరారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి, వారి ఆర్థిక స్థితిగతులను అంచన వేసి వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణాల కోసం ఆర్థిక సాయం అందించాలనిఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, నిరుపేద ఉద్యమకారులకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సర్వం కోల్పోయి కేసుల పాలైన నిరుద్యోగ యువతకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని, భౌగోళిక తెలంగాణ లో ప్రజలకు సరైన న్యాయం జరగలేదని ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు ఉద్యమం కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. త్వరలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ తో ఉద్యమ కారుల సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజాసంఘాల నాయకులు జాలిగం రాజు, రత్నం కిరణ్, ఐతే బాపు, మల్లేష్, పార్వతక్క, రావుల రమేష్ నారా శంకర్, లావణ్య, మనోజ్ , రమేష్ లు పాల్గొన్నారు

## సోలార్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, జూలై 13, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన సోలార్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, దేశంలో పునరుత్పాదక ఇంధన రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, అందులో సోలార్ ఎనర్జీకి విశేష ప్రాధాన్యం ఏర్పడిందని తెలిపారు. భవిష్యత్తులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, నిర్వహణ, నిర్వహణ సేవలు, ఇన్‌స్టాలేషన్ రంగాల్లో నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సోలార్ ప్యానెల్ అమరిక, నిర్వహణ, లోపాల గుర్తింపు, మరమ్మతులు, ఇన్వర్టర్ వ్యవస్థలు, విద్యుత్ భద్రతా ప్రమాణాలు, సాంకేతిక అంశాలపై ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా యువతను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్ది, ఉపాధి అవకాశాలను విస్తరించడమే సింగరేణి సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కృష్ణ ప్రసాద్, వి.టి.సి. మేనేజర్ నజీర్, అసిస్టెంట్ మేనేజర్ మహేశ్, ట్రైనర్ జయంత్ పాల్గొన్నారు.



## మొగుళ్లపల్లి మండలంలో రూ.1.80 కోట్ల సీసీ రోడ్ల ప్రారంభం

మొగుళ్లపల్లి, జూలై 13, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల, ఎల్లారెడ్డిపల్లి, మొగుళ్లపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర మండలాల కంటే మొగుళ్లపల్లి అభివృద్ధిలో వెనుకబడి ఉన్నందున, ఈ మండలానికి అత్యధిక నిధులు కేటాయించి ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించలేదని, ప్రజా ప్రభుత్వం రాగానే అంబులెన్స్ ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపల్లిలో పూలే, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

మొగుళ్లపల్లి, జూలై 13, ప్రభాత వార్త:



మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య కోసం పోరాడిన మహనీయుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేడు అందరికీ హక్కులు, స్వేచ్ఛ లభించాయని, సావిత్రిబాయి పూలే ఆనాడే మహిళా విద్యకు బాటలు వేశారని కొనియాడారు. విగ్రహాల ఏర్పాటుతో పాటు వారి సిద్ధాంతాలను భావితరాలకు అందించడమే వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా బీజేపీ బృందం

మహబూబాబాద్ టౌన్, జూలై13, ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబిత సవరణ కార్యక్రమాన్ని భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రతినిధుల బృందం సోమవారం తహశీల్దారు రాజేశ్వర్‌రావుతో కలసి పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బందితో సమావేశమైన ఇంటింటి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటరు వివరాల నమోదు, డిజిటలైజేషన్ పురోగతి, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.



మున్సిపాలిటిలోని 239బూత్‌ను సందర్శించిన బిజెపి బృందం ఎన్నికల సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు, బిఎల్‌ఓలు, బిఎల్‌ఏ-2, రాజకీయపార్టీల ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలు ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర పర్యటనలో బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం అశోక్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావ్వాల్ శ్యామ్ సుందర్ శర్మ, సర్ ఇంచార్జ్ ధరంసోత్ సీతారాంనాయక్, డిడ్డి మహేష్ వర్మ, నాళ్ల కిరణ్‌కుమార్ గుప్తా, రూపేష్, పవన్‌కళ్యాణ్, రవియాదవ్, దీపక్ పటేల్, ఆయా వార్డుల బూత్ ఇంచార్జ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో 15లక్షల నిదులతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

**-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్**

బయ్యారం, జూలై13, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని 3వ వార్డు బీసీ కాలనీ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.15లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీ కాలనీ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరు కూడా ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామంలోని బీసీ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాలనీలో ఇప్పటి వరకు 55లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని సీసీరోడ్లు, త్రాగునీటి సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన వంటి పనుల ద్వారా కాలనీల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు, చల్లా సురేష్, పసుపులేటి సతీష్, సుక్కయ్య, కిషన్, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు, శ్రీను, రామయ్య, రాజు, అంజయ్య, పద్మ, రామకృష్ణచారి, రాంబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ ఎలక్ట్రికల్ అధినేత నాళ్ల వీరన్నకు సిఆర్ఐ సంస్థ అవార్డు

**-శుభాకాంక్షలు తెలిపిన బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్**

బయ్యారం, జూలై13, ప్రభాతవార్త: నాలుగు దశాబ్దాలకు పైగా రైతుల నమ్మకంతో పనిచేస్తున్న ప్రకాష్ ఎలక్ట్రికల్స్ అధినేతకు స్టార్ ఫర్మామెన్స్ అవార్డు లభించింది. జిల్లా కేంద్రంలో గత 40ఏళ్లకు పైగా రైతులకు నాణ్యమైన, నమ్మకమైన సిఆర్ఐ వ్యవసాయ మోటార్లు విక్రయిస్తున్న ప్రకాష్ ఎలక్ట్రికల్స్ పనితీరుతో ప్రతీ సంవత్సరం సిఆర్ఐ పంప్స్ సంస్థ నిర్వహించి రాష్ట్రస్థాయి అవార్డుల్లో ఈ యేడాది కూడా ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ హైద్రాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో వీరన్న స్టార్ ఫర్మామెన్స్ అవార్డు అందుకున్నారు. హైద్రాబాద్‌లో జరిగిన సీఆర్ఐ రాష్ట్ర డీలర్ల సమావేశంలో ఆ కంపెనీ జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ రీజినల్ మేనేజర్లు శ్రీనివాస్, మహేందర్, రాము, సునిల్ నాళ్ల వీరన్నకు అవార్డు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రకాశ్ ఎలక్ట్రికల్స్ అంటేనే ఒక బ్రాండ్ అని కొనియాడారు. నాళ్ల వీరన్న అంటేనే వినియోగదారులకు ఒక బలమైన నమ్మకం అన్నారు. గత 40ఏళ్లకు పైగా మానుకోట జిల్లా కేంద్రంలోనే కాకుండా చుట్టుప్రక్కల ఎన్నో గ్రామాల రైతులకు, వినియోగదారులకు ప్రకాష్ ఎలక్ట్రికల్స్ అందిస్తున్న పరికరాలు నాణ్యతకు చిరునామాగా నిలిచాయన్నారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిభా వంతంగా సీఆర్ఐ సేవలను రైతులకు చేరువ చేస్తూ తన నిబద్ధత గల పనితీరును కనబర్చినందుకుగాను రాష్ట్ర ప్రతిష్టాత్మక అవార్డు వీరన్న సొంతమైందని తెలిపారు. పురస్కార గ్రహీత నాళ్ల వీరన్న మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సీఆర్ఐ సంస్థ నుండి ఐదోసారి రాష్ట్రస్థాయి పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు అందుకున్న నాళ్ల వీరన్నకు బయ్యారం ఎలక్ట్రికల్స్ అసోసియేషన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామ విలాస్ రోడ్డు పనులకు శ్రీకారం

మరిపెడ, జూలై13, ప్రభాతవార్త: మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని 7వ వార్డు పరిధిలోని శ్రీరామవిలాస్ గల్లీలో గత కొన్ని రోజులుగా వాయిదా పడిన పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ కాలం సునితరవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కాంతమ్మ కరణ్‌సింగ్, నీలాలచ్చిరాం, రాములు, గౌతమ్‌రెడ్డి, సుజాత మహిపాల్‌రెడ్డి, భాస్కర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, ప్రమోద్, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

గార్ల, జూలై13, ప్రభాతవార్త:



నులి పురుగుల భారి నుండి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతీరాంనాయక్, వైద్యాధికారి డాక్టర్ హన్మంతరావులు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ, నిర్మల హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకునే ఆహారం ద్వారా క్రిములు నోటి నుండి కడుపులోకి చేరడం ద్వారా పిల్లల కడుపులో నులిపురుగులు తయారవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి నులిపురుగుల బారినుండి పిల్లలను కాపాడాలన్నారు. వైద్యాధికారి హన్మంతరావు మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకోవడం ద్వారా చేతి గోర్ల ద్వారా క్రిములు చేరుతాయని దీని వలన పిల్లల్లో బరువు తగ్గడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఏర్పడుతాయన్నారు. పిల్లలకు ఒక సంవత్సరం నుండి 19సంవత్సరాల లోపు వరకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీలక్ష్మి, సిహెచ్ఓ సక్కుబాయి, హెచ్ఈఓ లేఖ్యానాయక్, ఎంఎల్‌హెచ్‌పి సుమతి, పాఠశాల ప్రిన్సిపల్స్, ఏఎన్ఎంలు పార్వతి, తార, సిబ్బంది పాల్గొన్నారు.

## 22వ వార్డులో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి

**-వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి**

మహబూబాబాద్ టౌన్, జూలై13, ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డులోని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1నుండి 19సంవత్సరాలలోపు పిల్లలందరికి నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వేయించాలన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకునే ఆహారం ద్వారా క్రిములు నోటి నుండి కడుపులోకి చేరడం ద్వారా పిల్లల కడుపులో నులిపురుగులు తయారవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి నులిపురుగుల బారినుండి పిల్లలను కాపాడుకోవాలని ధనలక్ష్మి సూచించారు. అనంతరం రజియా టీచర్ ఆధ్వర్యంలో పిల్లలకు పాఠశాల యూనిఫాం, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అశ్విని, ఎడబ్ల్యూసి టీచర్ రజియా, సుకర్ల పాల్గొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా పంటసాగు విధానాలు మారాలి

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం, జూలై13, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మల్లేలా అవగాహన కల్పించేందుకు బయ్యారం మండల మహిళా భవన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విఓలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో రైతులు పెసర, మినుము, అలసంద, కూరగాయల పంటలు, ఆయిల్‌ఫామ్ ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతులు వ్యవసాయం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, కూరగాయల సాగు సుస్థిర వ్యవసాయానికి ఇవి ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండలంలోని 73గ్రామ మహిళా సమాఖ్య ప్రతినిధులు తమ గ్రామాల్లో రైతులకు ఈ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. 5ఎకరాలకు పైగా సాగు భూమి కలిగిన రైతులను ఆయిల్‌ఫామ్ సాగువైపు ప్రొత్సహిస్తున్న వెదురు, మునగ, పంటల సాగుపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏపిఎం శ్రీనివాస్, డీపీఎం శ్రీకాంత్, కమ్యూనిటి కోఆర్డినేటర్లు, మండలంలోని 73గ్రామ ఆర్గనైజర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంతోష కుటుంబానికి అండగా ఉంటా

## రామన్నగూడెం మాజీ సర్పంచ్ రణధీర్ రెడ్డి

నరసింహుల పేట జూన్ 13 ప్రభాతవార్త

ఏరా నాగి కుటుంబానికి అండగా ఉండి వారి కుటుంబాన్ని ఆదుకుంటానని నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కె రణధీర్ రెడ్డి వారి కుటుంబానికి భరోసా



కల్పించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎరనాగి సంతోష్ భార్య ప్రవంతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి అనంతరం ఆయన మాట్లాడుతూ సంతోష్ కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని సంతోష్ కు భరోసా కల్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసా యాకయ్య గ్రామస్తులు మహమ్మద్ పాషా లెక్కల సంపత్ రెడ్డి ఏరా నాగి వెంకన్న యాకయ్య చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు

## రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి

నెల్లికుదురు జులై 13 ప్రభాతవార్త :

కిడ్నీ బాధితులకు ప్రభుత్వం రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ



సోమవారం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల చంద్రమోళి గౌడ్ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి నెల్లికుదురు మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడగల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని కోరారు

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు

## వేసుకోవాలి

నెల్లికుదురు జులై 13 ప్రభాతవార్త :

వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు కేవలం వరిపంట వేయటమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి సాగుకు సమయత్తం కావాలని మండలం లోని శ్రీరామగిరి సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు ఈ ఏడాదిలో ఎల్ నీనో ప్రభావం వల్ల పంటలు తక్కువగా పండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు స్పష్టంగా చెప్పినందున రైతులు ఆరుతడి పంటలు వేసుకొని ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలని పంట మార్పిడి వల్ల రైతులు లాభసాటి వ్యవసాయం చేయవచ్చన్నారు ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సుష్మ, వ్యవసాయ శాఖ ఏఈఓ ప్రతిభ, పంచాయతీ కార్యదర్శి మోనిక రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు




## నులిపురుగుల నివారణకు

## కృషి చేయాలి

నెల్లికుదురు జులై 13ప్రభాతవార్త :

చిన్న పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగకుండా వారి పొట్టల్లో చేరి వారిని బలహీనంగా మార్చుతున్న నులిపురుగుల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై కృషి చేయాలని స్థానిక వైద్యాధికారి డా. రమ్య అన్నారు సోమవారం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నులిపురుగుల నివారణ




కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బండాజోల్ మాత్రలను వేశారు ఈ సందర్భంగా మాట్లాడారు నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపంతో రక్తహీనత వల్ల శారీరకంగా మానసికంగా అలసిపోతుంటారని అన్నారు పిల్లలు వీటి బారిన పడకుండా గోర్లు కత్తిరించుకోవాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన అనంతరం చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలని వారికి తెలిసేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పాలని సూచించారు ఆరోగ్య కరమైన జీవనవిధానం తో వీటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు ఈసందర్భంగా ఆమె వెంట పి హెచ్ ఎన్ మంగమ్మ , ఏ ఎన్ ఎం భూలక్ష్మి ధ, ఆశా కార్యకర్తలు, వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు

## డిగ్రీ విద్యార్థిని అనుమానాస్పద

## ఆత్మహత్య కేసు నమోదు

కాజీపేట,మండలం జూలై 13 (ప్రభాతవార్త)

కాజీపేట పిఎస్ పరిధిలోడిగ్రీ విద్యార్థిని అనుమానాస్పద ఆత్మహత్య,హన్మకొండ నయీమ్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే జుహేరియా(19) అనే డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నట్లు కాజీపేట పోలీసులు తెలిపారు.ఘటన నేపథ్యంఫిర్యాదుదారుడైన అమీర్(21), తండ్రి షమీముద్దీన్, నివాసం జూబ్లీ మార్కెట్, కాజీపేట తెలిపిన వివరాల ప్రకారం.వారి కుటుంబం(తల్లి నస్రీన్, సోదరి జుహేరియా)గత 4 నెలలుగా హన్మకొండలోని నయీం నగర్ ఏరియాలో అద్దెకు ఉంటున్నారు. గత 10 రోజుల క్రితం జుహేరియా కాలేజీ తరపున స్టడీ టూర్కు వెళ్ళి, 3 రోజుల క్రితం తిరిగి వచ్చింది. అయితే కుటుంబ సభ్యులకు తెలియకుండా నయీంనగర్లోని ఇల్లు ఖాళీ చేసి, కాజీపేటలోని జూబ్లీ మార్కెట్ ఏరియాలో మరో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఈ విషయమై నిన్న రాత్రి (12.07.2026) సుమారు 9:30 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆమెతో గొడవపడ్డారు.ఆ తర్వాత కుటుంబ సభ్యులు భోజనానికి వెళ్ళి తిరిగి వచ్చేసరికి, జుహేరియా ఇంట్లోని మధ్య గదిలో సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. వెంటనే బంధువుల సహాయంతో ఆమెను క్రిందికి దించగా, అప్పటికే ఆమె మృతి చెంది ఉంది. మృతురాలి చేతులపై(5 నుండి 6 వరకు) కోసుకున్న గాయాలు ఉన్నట్లు గుర్తించారు.పోలీసుమృతురాలి సోదరుడు అమీర్ ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు కాజీపేట సబ్ఇన్స్పెక్టర్ బి.శివ కేసు నమోదు చేశారు.క్రైమ్ నంబర్ 177/2026 అండర్ సెక్షన్ 194 (భారతీయ నాగరిక్ సురక్ష సంహిత) క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం తరలించనున్నారు. ఈ ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై పోలీసులు విచారణ,జరుపుతున్నట్లు కాజీపేట పోలీసులు తెలిపారు.

# తొర్రూరు వార్త

## అన్నదాతకు అండగా రైతు ప్రజా ప్రభుత్వం

### రైతు భరోసా అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### తెలుపుతూ పాలభిషేకం

రాయపర్తి ప్రభాతవార్త జూలై 13

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలో రైతు సంబరాలు అంబరన్నంటాయిఅన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా..ప్రజా ప్రభుత్వం వానకాలం పెట్టుబడి సహాయం!!రైతు భరోసా నిధులు విడుదల చేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞత తెలిపిన కార్యక్రమం.. మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి బ్లాక్ అధ్యక్షుడు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల ముఖ్య నాయకులు,రైతు సంఘాల నేతలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా అన్నదాతలకి ఎకరానికి 12,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు ప్రజా ప్రభుత్వం మాత్రమే రైతు భవిష్యత్తును మార్చగలదని,వ్యవసాయాన్నికి అండగా నిలుస్తూ వానకాలం పెట్టుబడి సహాయం అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎంమ్మెల్యే యశ్విని రెడ్డి చిత్రపటాలకి పాలభిషేకం చేసినట్టు తెలిపారు,ఈ పంటకు కూడా సన్న బియ్యం వరికి రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు, అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.




## గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

## కేసు నమోదు

కాజీపేట, జూలై 13 (ప్రభాతవార్త)

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గుర్తుతెలియని వ్యక్తి(సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కాజీపేట పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి,ఘటన వివరాలు,ఫిర్యాదుదారుడు పిల్లి,శ్రీ రాంచరణ్ తండ్రి రాజు,వయస్సు 18 సం" వృత్తి విద్యార్థి, నివాసం కాజీపేట, తేదీ ఆదివారం రోజున ఉదయం సుమారు 0:3(అర్ధరాత్రి) ఫిర్యాదుదారుడు వెంకటాద్రి నగర్ రోడ్ నెం. 4 మూల మలుపు వద్ద తన కుక్కను తిప్పడానికి వెళ్లాడు. ఆ సమయంలో అక్కడ ఒక గుర్తుతెలియని మగమనిషి రోడ్డుపై పడిపోయి, స్పృహలేకుండా ఉండటాన్ని గమనించాడు. ఆసుపత్రికి తరలింపు వెంటనే స్పందించిన ఫిర్యాదుదారుడు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి, సదరు వ్యక్తిని వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి తేదీ 12/07/2026 మధ్యాహ్నం 2:24 గంటల సమయంలో మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.కాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శ్యాంసుందర్, ఆధ్వర్యంలో ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 178/2026 కింద, అండర్ సెక్షన్ 194 (భారతీయ నాగరిక్ సురక్ష సంహిత) ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి



శవపంచనామా నిర్వహించి, మృతుని వివరాలకై అతని బంధువుల సమాచారం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ వ్యక్తికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా కాజీపేట పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

## ట్రిపుల్ ఐటీ కి ఎంపిక

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

మండలం నుండి మరొక విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు మండల విద్యాధికారి సుజాత తెలిపారు. గూడూరు లోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మాలోతు దివ్య ఎస్ఎస్సి లో 547 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. కాగా తాజాగా బాసర ట్రిపుల్ ఐటి లో విద్యను అభ్యసించేందుకు ఈ బాలిక ఎంపికైందని ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వపాఠశాలల్లో చదవడం వల్ల ఇలాంటి అవకాశాలు లభిస్తాయని తెలిపిన ఎంఈఓ బాలికను అభినందించారు.



## పోలీసుల హెల్మెట్ అవగాహన ర్యాలీ

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీసులతోపాటు ద్విచక్ర



వాహదారులు పలువురు హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలపై ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కలిగించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి హెల్మెట్ ధారణను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ వినయ్ కుమార్, ఎస్ఐ గిరిధర్ రెడ్డిలు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కొరకు విధిగా హెల్మెట్లు ధరించాలని, ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు అధికంగా హెల్మెట్లు ధరించనివారే తీవ్రగాయాలపాలై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి పోలీసుల ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## భూముల రీ సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

మండలంలోని భూపతిపేట గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ సోమవారం పరిశీలించారు. మ్యాపుల ఆధారంగా భూముల వివరాలను, సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి పొరపాటు దొర్లకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా గూడూరు తహసీల్దార్ నాగ భవాని మాట్లాడుతూ ప్రభుత్వం మొదలు పెట్టిన భూముల రీ సర్వేలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో 10 గ్రామాలను ఎంపిక చేశారని, అందులో గూడూరు మండలంలో ఎంపికైన భూపతిపేట గ్రామంలో ఈ రీ సర్వే కొనసాగుతున్నదని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రస్తుతం గ్రామ సరిహద్దులను గుర్తించడం జరుగుతున్నదని, ఆ పనిని సోమవారం నుండి సర్వే టీం ప్రారంభించిందని తెలిపారు.



## విజయవంతంగా నులి పురుగు నివారణ మందు పంపిణీ

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండలంలో సోమవారం పురుగు నివారణ మందు పంపిణీ ప్రక్రియ విజయవంతంగా జరిగిందని తీగలవేణి, అయోధ్య పురం పీహెచ్సీల వైద్యాధికారులు వోర రాంబాబు, వీసాల పవన్ కుమార్ తెలిపారు. పీహెచ్సీల పరిధిలోని అన్ని



విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలలో నులిపురుగు నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తీగల వేణి పిహెచ్సి పరిధిలో 942 మందికి గాను 908 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేయగా అయోధ్యాపురం పిహెచ్సి పరిధిలో 6808 మంది గాను 5956 మందికి టాబ్లెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి ఈ నెల 20న మాప్ అప్ డే సందర్భంగా టాబ్లెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని గూడూరు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ప్రారంభించగా తీగలవేణి ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి రాంబాబు, హెచ్ఎం ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే విధానాల గురించి అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ ను ప్రారంభించిన వేం

**కేసముద్రం, జూలై 13, ప్రభాతవార్త**

కేసముద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ ను రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో తాత్కాలిక ఏర్పాటుచేసిన ఈ ఫైర్ స్టేషన్ ప్రారంభంతో కేసముద్రం మండల వాసుల



కొన్నేళ్ల కల సాకారమైనట్లయింది. అదేవిధంగా ఆయన స్థానిక డిసిసి బ్యాంకును, కాట్రపల్లి లోని పురాతన శివాలయాన్ని సందర్శించి పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో స్టేట్ ఫైర్ డిజి విక్రమ్ సింగ్ మాన్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హౌసింగ్ పీడీ పురుషోత్తం, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సునీత వెంకన్న, జిల్లా ఫైర్ అధికారి శ్రీనాథ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూగులోతు జ్యోతి, డిసిసి బ్యాంకు ఆర్ఎం చైతన్య, సీఈఓ సుల్తానా, తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.




## పంటల మార్పిడి పై అవగాహన

**గూడూరు జూలై 13 ప్రభాతవార్త**


పంటల మార్పిడి విధానం, వర్షాభావ పరిస్థితుల్లో నీటి వినియోగం తక్కువగా ఉండే పంటల సాగు గురించి మండలంలోని వెంగంపేట గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ సమావే



శంలో సర్పంచ్ గుగులోత్ జవహర్, ఉపసర్పంచ్ కట్ల విష్ణు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉన్నందువల్ల ఎప్పుడూ సాగుచేసే పంటలు కాకుండా ప్రభుత్వం సూచిస్తున్నట్లుగా తక్కువ నీటిని వినియోగించే పెసర, మినుము, బొబ్బెర,కందులు,జొన్న,సజ్జ రకాలను సాగు సాగుచేయాలని దానివల్ల పంట మార్పిడి చేసినట్లవ్వడమే కాకుండా, అధిక దిగుబడి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చందన, కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు ఉపేంద్ర, రవి, రాఘవరెడ్డి, సాయిలు రమేష్, భద్రు, నర్సింహా, నాగయ్య, బిక్కు, కొమురయ్య, కిషన్, వెంకన్న పాల్గొన్నారు.

## రాయపర్తి మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడిగా కందికట్ల యాకయ్య

**రాయపర్తి ప్రభాతవార్త జూలై 13**



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీస్సుల తో , రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా శ్రీ కందికట్ల యాకయ్య నియమితులయ్యారు.యాకయ్య గారు పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం.

## లింగ వివక్ష సరైంది కాదు

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**

ఆడపిల్లల పట్ల లింగ వివక్షత చూపడం సరైంది కాదని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. స్థానిక ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని, ముందుగా తల్లి దండ్రులు పిల్లల పట్ల వివక్ష చూపకుండా సమానంగా చూస్తే సమాజంలో కూడా ఆడపిల్లలను గౌరవంగా చూస్తారన్నారు. బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి వివరించారు. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్లు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎల్ సంధ్య రాణి, ఏపీఎం వీరయ్య, ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణే ధ్యేయం : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వినియోగంపై ప్రత్యేక దృష్టి**

**నెలవారీ నేర సమీక్షలో ఎస్పీ ఆదేశాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, మరియు నేరాల నియంత్రణ చర్యలపై ఆయన సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి కేసులోనూ నాణ్యమైన, పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థలో ప్రతి కేసు వివరాలను సకాలంలో నమోదు చేసి, నిరంతరం అప్డేట్ చేయాలని, పారదర్శకత, సేవల నాణ్యత పెంపొందించడానికి సాంకేతికతను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలు, రోడ్డు ప్రమాదాలపై గ్రామ స్థాయి వరకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, వాటిని పర్యవేక్షి ంచాలన్నారు. ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. గ్రామ స్థాయి పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ, విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ భద్రతకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం

**-జిల్లా ఎస్పీ శబరీష్**

గార్ల, జూలై 13, ప్రభాతవార్త:




గ్రామ భద్రతకు గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలు, రహదారి భద్రత, నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో సోమవారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శబరీష్ పాల్గొని హెల్మెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన ఊరు - మనబాధ్యత కార్యక్రమం ద్వారా గ్రామాలు స్వచ్ఛందంగా తీసుకుంటున్న నిర్ణయాల సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలుకుతాయన్నారు. ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసం నో హెల్మెట్ నో ఎంట్రీ నిబంధనను అమలు చేయాలని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా గంజాయి రహిత గ్రామల లక్ష్యంతో ముందుకు సాగాలని గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి గ్రామం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ ప్రామిస్ ప్రేమ్ వద్ద యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంజాయికి, ఇతర మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటామని తమ గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చట్టాలను గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా భారతి, వీరన్న, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు, డిఎస్పి తిరుపతిరావు, సిఐ రవీందర్, ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రీసర్వే కార్యక్రమంపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లు తప్పక రీ సర్వేలో పాల్గొనాలని సూచించారు. ఈ నెల 20వ తేదీలోగా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. శాస్త్రీయంగా సర్వే నిర్వహించడం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి ఇదొక గొప్ప అవకాశమని, సర్వేయర్లు అందరూ తప్పకుండా ఈ రీసర్వేలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మొత్తం 91 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారంతా రీసర్వే విధుల్లో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ లోపు విధులకు హాజరుకాని సర్వేయర్ల లైసెన్స్‌లను రద్దు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమికంగా 7 గ్రామాలలో ఈ రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ వెల్లడించారు. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న రైతుల భూ సమస్యలను పరిష్కరించడంలో సర్వేయర్ల పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, ఈ బాధ్యతగా గుర్తించి సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జిల్లాలోని లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 71 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా అర్జీదారులను చెప్పండి... మీ సమస్య ఏంటి? అంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో కలెక్టరేట్‌కు వస్తున్నారని, అధికారులందరూ వారి వారి దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. నిబంధనల ప్రకారం అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో మహబూబాబాద్ జిల్లా మొదటిస్థానంలో నిలువాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచే విధంగా క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులను చైతన్యపరుచాలన్నారు. పూర్తి చేసిన వాటికి బిల్లులు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం 90రోజుల పనుల కార్యక్రమంలో చేపట్టే అన్ని అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని గ్రామస్థాయిలో పనులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, మున్సిపల్ కమిషనర్ వినోద్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఖాళీలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని మహబూబాబాద్ మోడల్ బాలికల వసతిగృహం, నెల్లికుదురు, తొర్రూరు(గుర్తూరు), కేసముద్రం(కల్వల)లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, అసిస్టెంట్ కుక్-1, అసిస్టెంట్ కుక్-2, కేర్ టేకర్ కం వార్డెన్, హెడ్ కుక్ ఖాళీలను భర్తీ చేయుటకు విద్యార్హతలు కలిగి జిల్లాకు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 11 నుండి 15వరకు సంబందిత మండలాల విద్యాశాఖ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిఈసిఓ వై.గాయత్రి సెల్:9441065068 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## కుట్టుపని ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలోని సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూని ఫాంలను అందజేయడానికి కుట్టుపని ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అ ది. కా ం ు ల స ు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యూనిఫాంల తయారీ, ప్రగతిపై ఎస్సీ, బీసీ, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో కుట్టుపని పురోగతిని ప్రతిరోజు సమీక్షి ంచాలని అన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల యూనిఫాంల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకూడదని, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. వివిధ సంక్షేమ శాఖల అధికారులు మరియు స్వయం సహాయక, మెప్మా సంఘాలు సమన్వయంతో ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డీఈఓ రాజేందర్, డిఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, బిసి సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, మైనారిటీ సంక్షేమ అధికారి నాగ సాగర్, మైనారిటీ సంక్షేమ అధికారి కుమార స్వామి, సంక్షేమ మరియు మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.